# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 32 ❖ Issue - 7 ❖ September 2025



OWN AN

# AWARD-WINNING FRANCHISE




Entrepreneur
45TH ANNUAL
FRANCHISE 500
TOP LOW-COST
2024

With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.



bestbrains
LEARNING CENTERS

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**Volume-32 Issue-7**
**September 2025**

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

***Our Mission***

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*President*
**Naren Kodali**
703-371-5029; president@tana.org

*Executive Vice President*
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

*Immediate Past President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

*Secretary*
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

*Treasurer*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

*Joint Secretary*
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

*Joint Treasurer*
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

*Community Services Coordinator*
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

*Cultural Services Coordinator*
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

*Women Services Coordinator*
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

*Special Projects Coordinator*
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

*International Coordinator*
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

*Sports Coordinator*
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

*Health Services Coordinator*
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

*Benefits Coordinator*
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

*Media Coordinator*
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

*NRI Students Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org

*Social Welfare Coordinator*
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

*Youth Coordinator*
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

*Education Coordinator*
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

*Regional Coordinators*
**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West




**ముఖచిత్రం:** బతుకమ్మ
కాపు రాజయ్య


రైతులకు టార్పాలిన్స్ పంపిణీ
16





విద్యార్థులకు తానా స్కూల్ బ్యాగుల పంపిణీ
18-25

తానా మిడ్ అట్లాంటిక్ ఆధ్వర్యంలో అడాప్ట్ ఎ హైవే
26





TANA Mid-Atlantic Throwball Tournament
30

వంశీ
పొలమారిన జ్ఞాపకాలు
స్టిల్స్ సత్యం
48




## ఇంకా...


| | | |
|---|---|---|
| Editorial | ... | 05 |
| TANA President's Message | ... | 07 |
| TANA Executive Committee | ... | 08 |
| TANA Board of Directors | ... | 10 |
| TANA Foundation | ... | 11 |
| TANA Foundation Donation Form | ... | 12 |
| రైతు కోసం తానా | ... | 14 |
| న్యూ ఇంగ్లాండ్ స్కూల్‌లో బ్యాక్‌పాక్‌ల పంపిణీ | ... | 18 |
| న్యూజెర్సీలో విద్యార్థులకు బ్యాక్‌పాక్‌ల పంపిణీ | ... | 20 |
| చార్లెట్‌లో తానా బ్యాక్‌పాక్‌ల పంపిణీ కార్యక్రమం | ... | 22 |
| మిన్నియా పోలిస్‌లో బ్యాక్‌పాక్‌ల వితరణ | ... | 24 |
| మిన్నియా పోలిస్‌లో ఇండియా ఫెస్ట్ తానా పాఠశాల సభ్యత్వ నమోదు | ... | 29 |
| న్యూయార్క్ ఇండియా డే వేడుకల్లో తానా | ... | 34 |
| ఎల్బ్రస్ శిఖరంపై తానా విశ్వ గురుకులం పతాకం | ... | 36 |
| తానా ఆన్‌లైన్ కాలిక్యులస్ సమ్మర్ క్యాంప్ | ... | 40 |
| ఆరుద్ర శతజయంతి | ... | 42 |
| కథ - ఎండ్ ఆఫ్ ది టన్నెల్ - పాణిని జన్నాభట్ల | ... | 56 |
| జ్ఞాపకాలు - ప్రూఫ్ రీడింగ్ - ఎ. జగన్నాథ శర్మ | ... | 63 |
| సినిమా - రూటే సెపరేటు - జలపతి & శ్రీ అట్లూరి | ... | 66 |



# సంపాదకీయం

ఈ నెలలో తెలుగువారు అతి ముఖ్యమైన రెండు పండుగ సంబరాలు జరుపుకుంటున్నారు. అందులో ఒకటైన దసరా పండుగ దేశవ్యాప్తంగా జరుపుకునే పండుగ. బతుకమ్మ మాత్రం తెలంగాణ ప్రాంతానికి మాత్రమే పరిమితమైన పండుగ. సాధారణంగా పండుగలు రెండు రకాలుగా ఉంటాయి. భక్తిపరమైన పండుగలు, సంస్కృతిపరమైన పండుగలు. ఈ రెండిటిలో ఒకటి భక్తిపరమైనది కాగా, బతుకమ్మ సంస్కృతీపరమైన పండుగ. ప్రముఖ కవి కాళోజీ అప్పుడప్పుడు బతుకమ్మ పండుగ గురించి ఉద్వేగంగా ఒక మాట అనేవారు- 'ప్రపంచంలో బతకటాన్ని వేడుకగా జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ' అని. అందుకనే పూలతో, ఆట పాటలతో గడిపేస్తారు.

ఈ పండుగల ఆనందహేల నడుస్తుండగానే అమెరికాలో హెచ్1బి వీసా కలకలం మొదలైంది. ఇది కొంచెం బాధాకరమే అయినా త్వరలో సమసిపోతుందని ఆశిద్దాం. అందుకు భారత ప్రభుత్వం వైపు నుంచి, పారిశ్రామిక వర్గాల నుంచి ప్రయత్నాలు మొదలయ్యాయి. ఏదేమైనా స్పష్టమైన అవగాహనతో జాగ్రత్తగా ఉండవలసిన తరుణం ఇది.

తెలుగువారికి ఆరుద్ర సినీకవిగానే పరిచయం. కానీ ఆయన గొప్ప పరిశోధకుడు. సమగ్ర ఆంధ్ర సాహిత్యచరిత్రని పరిశోధించి, పదమూడు సంపుటాల్లో నిక్షిప్తీకరించిన ఘనత ఆయనది. ఇది ఆయన శతజయంతి సంవత్సరం. ఆయనకి నివాళిగా వారి సినిమా పాటలపై సమగ్ర వ్యాసాన్ని అందిస్తున్నాం.

తానా కార్యక్రమాలు, ఇతర సాహిత్య, సినీ విశేషాలతో పత్రిక మిమ్మల్ని అలరిస్తుందని ఆశిస్తూ...

పాఠకులకు, ప్రకటనకర్తలకు, తానా సభ్యులకు, అందరికీ పండుగ శుభాకాంక్షలు.

ధన్యవాదాలతో...

సాయి బ్రహ్మానందం గొర్తి

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**Telugu Association of North America**

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits








## Car Rentals

enterprise National

### Enterprise and National Car Rental

Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

Budget — **Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

AVIS — **Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

dollar. — **Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

Thrifty — **Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

HYATT HOTELS & RESORTS — **Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

IHG HOTELS & RESORTS — **IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

CHOICE GROUP GOODWILL PROJECTS — **Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

SHERWIN WILLIAMS. — **Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

MATTRESS FIRM — **Mattress Firm:** Corporate Account#13081634 Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

DISCOUNT TIRE — **Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

MAVIS TIRES, BRAKES — **Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

jiffy lube — **Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

Valvoline — **Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

TAKE 5 — **Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

NAPA AUTO PARTS — **NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt



NAREN KODALI

*President*

## President's Message

తానా సభ్యులకు నమస్కారం.

తానా ఎల్లప్పుడూ అమెరికాలో తెలుగువారికి అందుబాటులో ఉండి, ఉపయోగపడే విధంగా ప్రభావవంతమైన కార్యక్రమాలు మరియు అత్యవసర పరిస్థితులలో *Team Square* ద్వారా సేవలు అందిస్తూ తన మిషన్‌కు అనుగుణంగా ముందుకు సాగుతోంది.

రాబోయే నెలలో జరగబోయే నవరాత్రి, విజయదశమి, బతుకమ్మ మరియు దీపావళి పండుగల శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పర్వదినాలు ప్రతి ఇంటిలో ఆనందం, ఐకమత్యం, మరియు శ్రేయస్సు నింపాలని కోరుకుంటున్నాను.

సెప్టెంబర్ నెలలో తానా కార్యవర్గం నిరవధికంగా కృషిచేసి పలు సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. విద్యార్థులకు ఉపయోగపడేలా బ్యాక్‌పాక్ పంపిణీ, *SAT* శిక్షణ, వేసవి శిబిరాలు, మహిళల కోసం త్రోబాల్ టోర్నమెంట్, యువతకు *OPT*మరియు *H1B*లో వచ్చిన మార్పులపై అవగాహన సమావేశాలు, సమాజానికి ఆరోగ్య అవగాహన సమావేశాలు, అలాగే పేద విద్యార్థులకు ఫీజు చెల్లింపు మరియు పుస్తక పంపిణీ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి.

సమాజ శ్రేయస్సు కోసం విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వృత్తి మార్గదర్శకత రంగాలలో చేపట్టిన ప్రతి ప్రయత్నం, మన సభ్యుల సహకారం, సేవాభావం వలన మరింత బలంగా నిలుస్తోంది.

పండుగల ఆహ్లాదం ప్రతి ఇంటిలో సంతోషం నింపాలని కోరుకుంటున్నాను.

ధన్యవాదాలు!

మీ

డా. నరేన్ కొడాలి

# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027



**Naren Kodali**
*President*



**Srinivas Lavu**
*Executive Vice President*



**Niranjan Srungavarapu**
*Past President*



**Sunil Pantra**
*Secretary*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*



**Lokesh Konidala**
*Joint Secretary*



**Rajesh Yarlagadda**
*Joint Treasurer*



**Sai Bollineni**
*Community Service Coordinator*



**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*



**Krishna Prasad Sompally**
*International Coordinator*



**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*



**Madhuri Yeluri**
*Health Services Coordinator*



**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*



**Paramesh Devineni**
*Media Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*



**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*



**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*



**Venkata Rao Adusumalli**
*Education Coordinator*

# REGIONAL COORDINATORS


**Sudheer Chand Narepalepu**
*New Jersey*


**Srinivas Bharthavarapu**
*New York*


**Phani Kantheti**
*Mid Atlantic*


**Sudheer Kommi**
*Capital*


**Ravi Chandra Vadlamudi**
*Appalachian*


**Ramprasad Chilukuri**
*North*


**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*


**Ravi Kumar Potla**
*South Central*


**Satish Kotapati**
*DFW*


**Hemakumar Gotti**
*Southern California*


**Mounika Manikonda**
*New England*


**Shekar Kollu**
*South East*


**Ramakrishna Vankina**
*North Central*


**Sudheer Unnam**
*North West*


**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*

# TANA FOUNDATION 2025-2027




**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*



**Bhakta Balla**
*Foundation Trustee*



**Srinivasa Kukatla**
*Foundation Trustee*



**Raja Surapaneni**
*Foundation Trustee*



**Naren Kodali**
*President (Ex-Officio)*



**Srinivas Yenduri**
*Foundation Trustee*



**Suresh Puttagunta**
*Foundation Trustee*



**Sridhar Gottipati**
*Foundation Trustee*



**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*



**Dr. Prasad Nalluri**
*Foundation Trustee*



**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*



**Kiran Duggirala**
*Foundation Trustee*



**Trilok Kantheti**
*Foundation Trustee*



**Sateesh Kommana**
*Foundation Trustee*



**Tagore Mallineni**
*Foundation Trustee*



**Devendra R Lavu**
*Foundation Trustee*



**Satish Meka**
*Foundation Trustee*



**Srinivas Oruganti**
*Foundation Trustee*



**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address:______________________________ Phone:______________________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION

**PER EACH TARPAULIN: $25**

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."





**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# రైతు కోసం తానా

విత్తనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము
# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

**SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.**

**PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT $100**




**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# రైతు కోసం తానా
# రైతులకు టార్పాలిన్స్ పంపిణీ

తెలుగు ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించటానికి ముందుండే ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అధ్యక్షులు నరేన్ కొడాలి, తానా కోశాధికారి రాజా కసుకుర్తి అధ్వర్యంలో రైతుల కోసం చేపట్టిన 'రైతు కోసం తానా' కార్యక్రమాల్లో భాగంగా టార్పలిన్స్ మరియు పవర్ స్ప్రేయర్స్ అందించింది. కూళ్ల గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ చిట్టూరి వెంకట సూర్యప్రకాశ్‌రావు చౌదరి తన 80వ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని రైతులకు తానా ఆధ్వర్యంలో టార్పాలిన్స్ బహుకరించారు.




పంటలు తీసుకొచ్చే సమయంలో వచ్చే వానల వల్ల ఇబ్బందులు పడే రైతులకు ఈ టార్పాలిన్స్ ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామస్తులు తెలియ









జేశారు. తానా చేసే ఇటువంటి సేవా కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు మరిన్ని ఇలాంటి ప్రయోజన కార్యక్రమాలు చేపట్టాలని ఇక్కడికి విచ్చేసిన వారు ఆకాంక్షించారు. రైతులు తానాకు ధన్యవాదాలు తెలియజేశారు.





# న్యూ ఇంగ్లాండ్ స్కూల్ పిల్లలకు బ్యాగుల పంపిణీ



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూ ఇంగ్లాండ్ విభాగం ఆధ్వర్యంలో ఫ్రాంక్లిన్‌లోని ఆరు పాఠశాలల్లో తానా బ్యాక్‌ప్యాక్ కార్యక్రమం కింద ఆగస్టు 27వ తేదీన స్కూల్ పిల్లలకు బ్యాగులను పంపిణీ చేశారు. 200 పైగా చిన్నారులకు బ్యాగులను అంద జేశారు. తమను ఆదరించిన అమెరికాలోని కమ్యూనిటీకి తమ వంతుగా సేవలందించాలన్న ఉద్దేశంతో తానా ఈ బ్యాక్‌ప్యాక్ కార్యక్రమాన్ని ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం కూడా బ్యాక్‌ప్యాక్ కార్యక్రమాన్ని తానా నాయకులు న్యూ ఇంగ్లాండ్












ప్రాంతీయ ప్రతినిధి మౌనిక మానికొండ చేపట్టారు. ఈ బ్యాగ్‌లో క్రేయాన్స్, ఎరేజర్స్, పెన్సిల్స్, షార్పనర్స్, పెన్నులు తదితర వస్తువులను ఉంచి విద్యార్థులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో న్యూ ఇంగ్లాండ్‌లోని తానా ప్రాంతీయ ప్రతినిధి మౌనిక మానికొండ, తానా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కృష్ణప్రసాద్ సోంపల్లి, త్రిభువన్ పారువల్లి పాల్గొన్నారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ డాక్టర్ టీన రోజర్స్ తానా దాతృత్వం చిన్నారులు ముఖాలకు చిరునవ్వులు తెచ్చిందని, తానా చేస్తున్న ఈ సేవా కార్యాక్రమాలు ఇతరులకు స్ఫూర్తినిస్తాయని అన్నారు.





# న్యూజెర్సీ ఫ్రీహోల్డ్ బరో స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

తానా న్యూజెర్సీ టీమ్ అధ్వర్యంలో ఫ్రీహోల్డ్ బరో స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ చేసారు. దాదాపు 200 మంది విద్యార్థులకు స్థానిక స్కూల్ అధికారులు, పోలీస్ అధికారులు, తానా ప్రతినిధుల చేతుల మీదుగా బాక్‌ప్యాక్‌లు మరియు స్కూల్ సామాగ్రి అందించారు.




అమెరికాలోని కమ్యూనిటీకి తమ వంతుగా సేవ లందించాలన్న ఉద్దేశంతో తానా అధ్యక్షులు నరేన్ కొడాలి మరియు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ లావు నాయకత్వంలో తానా ఈ బ్యాక్ ప్యాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తానా ప్రతినిధుల తెలియచేసారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచినందుకు తానా కోశాధికారి రాజా కసుకుర్తికి తానా న్యూజెర్సీ ప్రాంతీయ ప్రతినిధి సుధీర్‌చంద్ నారెపలుపు మరియు స్కూల్ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో తానా కోశాధికారి రాజా కసుకుర్తి, తానా న్యూజెర్సీ ప్రాంతీయ ప్రతినిధి సుధీర్ చంద్ నారెపలుపు, యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకురి, ఫౌండేషన్ ట్రస్టీలు శ్రీనివాస్ ఒరుగంటి, సతీష్ మేకా, తానా సేవకులు సుధీర్ రామపురం, ఉమా రవి, కిరణ్ భాసన, వెంకట్ పుసులూరి, రామకృష్ణ చెరుకురి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఫ్రీహోల్డ్ బరో స్కూల్ నిర్వాహకులు, టీచర్లు తానా కమ్యూనిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. తానా బ్యాక్‌ప్యాక్ కింద తమ స్కూల్‌ను













ఎంపిక చేసుకుని పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేసినందుకు వారు స్థానిక తానా నాయకులకు ధన్యవాదాలు చెప్పారు. పిల్లల తల్లి తండ్రులు తానాకు తమ అభినం దనలు తెలియజేశారు.



# ఛార్లెట్‌లో తానా బ్యాక్‌ప్యాక్ కార్యక్రమం విజయవంతం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రతి ఏటా బ్యాక్‌ప్యాక్ పేరిట చిన్నారులకు స్కూల్‌బ్యాగ్‌లను పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. తమను ఆదరించిన అమెరికాలోని కమ్యూనిటీకి తమవంతుగా సేవలు అందించాలన్న ఉద్దేశంతో తానా ఈ బ్యాక్ ప్యాక్ కార్యక్రమాన్ని ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం కూడా బ్యాక్ ప్యాక్ కార్యక్రమాన్ని తానా నాయకులు చేపట్టారు. ఛార్లెట్‌లో ఆగస్టు 20వ తేదీన హార్నెట్‌నెస్ట్ ఎలిమెంటరీ స్కూల్‌లోని పేదపిల్లలకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ బ్యాక్ ప్యాక్ కార్యక్రమం కింద దాదాపు 300కు పైగా బ్యాగ్‌లను పిల్లలకు అందజేశారు. ఇందులో క్రేయాన్స్, ఎరేజర్స్, పెన్సిల్, షార్పనర్స్, పెన్నులు తదితర వస్తువు లను కూడా కలిపి అందజేశారు.

ఈ కార్యక్రమంలో తానా అప్పలా చియాన్ ప్రాంతీయ ప్రతినిధి రవి వడ్లమూడి (నాని), తానా స్పెషల్ ప్రాజెక్ట్స్ కోఆర్డినేటర్ నాగమల్లేశ్వర పంచుమర్తి, తానా ఫౌండేషన్ ట్రస్టీ ఠాగూర్ మల్లినేని, తానా టీమ్ స్క్వేర్ ఛైర్మన్ కిరణ్ కొత్తపల్లి, తానా హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేటర్ మాధురి ఏలూరి, తానా రైతుకోసం ఛైర్ రమణ అన్నే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్కూల్ నిర్వాహకులు, టీచర్లు మాట్లాడుతూ, తానా కమ్యూనిటీకి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. తానా బ్యాక్‌ప్యాక్ కింద తమ స్కూల్‌ను ఎంపిక చేసుకుని పిల్లలకు స్కూల్‌బ్యాగ్‌లను పంపిణీ చేసినందుకు స్థానిక తానా నాయకులకు ధన్యవాదాలు చెప్పారు. పిల్లల తల్లితండ్రులు తానాకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.




TELUGU ASSOCIATION OF NORTH AMERIC
Charlotte
BACK PACKPROGRA


GIVING BACK TO THE CO


ఉత్తర అమెరికా
తెలుగు సంఘము



# మిన్నియా పోలిస్‌లో తానా బ్యాక్ పాక్ విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నార్త్ సెంట్రల్ టీమ్ బ్యాక్ పాక్ కార్యక్రమంలో భాగంగా మిన్నియా పోలిస్ బెతూన్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. దాదాపు 100 మంది విద్యార్థులకు నార్త్ సెంట్రల్ టీమ్ ప్రతినిధులు.. రామ్ వంకిన, వేదవ్యాస్ అర్వపల్లి, మురళీకృష్ణతోపాటు శ్రీమాన్ యార్లగడ్డ బ్యాగులను అందజేశారు.



యూఎస్‌లోని కమ్యూనిటీకి తమ వంతుగా సేవలందించాలనే ఉద్దేశంతో తానా అధ్యక్షులు నరేన్ కొడాలి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ లావు నాయకత్వంలో ఈ బ్యాక్ ప్యాక్ కార్యక్రమాన్ని చేపట్టామని ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని రామ్ వంకిన స్పాన్సర్ చేశారు. కార్యక్రమాన్ని సమన్వయపరిచినందుకు తానా కమ్యూనిటీ సర్వీస్ కో ఆర్డినేటర్ సాయి బొల్లినేని, కోశాధికారి రాజా కసుకుర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి తానా నార్త్ సెంట్రల్ వాలంటీర్స్ వెంకట్ జువ్వ, జయరాం నల్లమోతు, సలాది నాయుడు, అజయ్ తాళ్లూరి, రామకృష్ణ








అన్నే, సురేష్ బొర్రా, రావు గుత్తా, కోటేశ్వర రావు పాలడుగుతోపాటు రామరాజు కనుమూరి సహకారం అందించారు.

తానా కమ్యూనిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా బెతూన్ ఎలిమెంటరీ స్కూల్ నిర్వాహకులు, టీచర్లు ప్రశంసించారు. తానా బ్యాక్ ప్యాక్ కింద తమ స్కూల్‌ను ఎంపిక చేసుకుని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినందుకు వారు తానా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.



# తానా మిడ్ అట్లాంటిక్ ఆధ్వర్యంలో 'అడాప్ట్-ఎ-హైవే'

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), మిడ్-అట్లాంటిక్ బృందం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6, 2025న హారిస్‌బర్గ్‌లోని సిల్వర్ స్ప్రింగ్ టౌన్‌షిప్‌లో 'అడాప్ట్-ఎ-హైవే' వాలంటీర్ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కోడాలి, తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, తానా బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, మిడ్-అట్లాంటిక్ రీజినల్ ప్రతినిధి ఫణి కంతేటి, కమ్యూనిటీ నాయకులు సతీష్ తుమ్మల, సునీల్ కోగంటి, సతీష్ చుండ్రు పర్యవేక్షించారు. వీరందరూ స్ఫూర్తిదాయక మాటలతో వచ్చినవారిని ఉత్సాహపరిచారు.

వందకు పైగా మధ్య, ఉన్నత పాఠశాల విద్యార్థులు తానా వాలంటీర్లతో కలిసి ఈ క్లీనప్‌లో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, సమాజం పట్ల బాధ్యతను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.












Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TANA
Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org


Telugu Association of North America
Telugu Association of North America









తానా మిడ్-అట్లాంటిక్ నిర్వహణ బృందం సభ్యులు రాజు గుండాల, వెంకట్ ముప్పా, శ్రీను కోట, శ్రీనివాస్ అబ్బూరి, నవీన్ తోకాల, వేణు మక్కెన, కిషోర్ కొంక, రాకేష్ పైడి తదితరులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఎంతో కృషిచేశారు. ఇందులో పాల్గొన్నవారికి రుచి కరమైన అల్పాహారాన్ని అందజేశారు.

వాలంటీర్ల కృషిని గుర్తిస్తూ వెంకట్ సింగు, ఫణి కంతేటి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంపట్ల తానా బోర్డు సభ్యుడు రవి పొట్లూరి సంతోషం వ్యక్తం చేస్తూ, ఇందులో పాల్గొన్నవారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమం సామాజిక సేవ, యువత భాగస్వామ్యం, పౌరగౌరవాన్ని పెంపొందించడంలో తానాకు ఉన్న చిత్తశుద్ధిని చాటిందన్నారు.



ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించినవారందరికీ మిడ్ అట్లాంటిక్ తానా నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

# మినియాపోలిస్‌లో ఇండియా ఫెస్ట్ తానా పాఠశాల సభ్యత్వ నమోదు

భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మినియాపోలిస్‌లో ఇండియా ఫెస్ట్ వేడుకలు జరిగాయి. ఈ సంబరాల్లో తానా నార్త్ సెంట్రల్ టీమ్ పాల్గొంది. ఈ సందర్భంగా తానా 'పాఠశాల' సభ్యత్వ నమోదు విశిష్టతను తెలుపుతూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

తానా పాఠశాల నార్త్ సెంట్రల్ కోఆర్డినేటర్ నాగరాజు మల్లంపాటి మాట్లాడుతూ, అమెరికాలోని తెలుగు పిల్లలకు సరళమైన తెలుగు నేర్పించి మన మాతృభాషను భావితరాలకు అందించడమే 'పాఠశాల' ముఖ్య ఉద్దేశమని చెప్పారు. అమెరికాలో నివాసముంటున్న తెలుగువారి పిల్లలను సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్న తరగతుల్లో చేర్పించాలని కోరినట్లు తెలిపారు. తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, తానా ఎగ్జిక్యూటివ్




వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, తానా పాఠశాల ఛైర్ భాను మంగులూరి ప్రోత్సాహంతో దీన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తానా నార్త్ సెంట్రల్ రిప్రజెంటేటివ్ రామ్ వంకిన, తానా సెంట్రల్ టీమ్ అజయ్ తాళ్లూరి, వేదవ్యాస్ ఆర్వపల్లి, వెంకట్ జువ్వా, తానా పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

రిజిస్ట్రేషన్ల కోసం వెబ్‌సైట్ www.paatasala.tana.org/registrationను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు. ❀





# TANA Mid-Atlantic Hosts 10th Annual Women's Throwball Tournament in Oaks, PA

The Telugu Association of North America (TANA) Mid-Atlantic Team successfully organized the 10th Annual Women's Throw ball Tournament on September 14, 2025, in Oaks, Pennsylvania with participation from over 100 women athletes across the region

The event was graced by Dr. Naren Kodali (TANA President), Ravi Potluri (TANA Board of Director), Phani Kantheti (Mid-Atlantic Regional Representative), Venkat Singu (Benefit Coordinator), Sai Bollineni (Community Service Coordinator), along with community leaders Satish Tummala, Satish Chundru, and Sunil Koganti who praised the growing enthusiasm for women's sports and encouraged participants.

The tournament was smoothly coordinated by Ranjith Mamidi and Chalam Pavuluri, with excellent support from referees Deepthi Koka and Chaitanya Katta.

A spirited group of youth volunteers including Dheeraj Yalamanchi, Shruthi Koganti, Pranav Kantheti, Niharika Kasturi, Yashasvi Ala, and several other high school students worked tirelessly in challenging weather, managing court setup, logistics, and umpiring.

Heartfelt thanks to Venu Sangani (Spruce Information) for serving as the grand sponsor of the tournament and for their generous support in making this event a grand success.

The competition featured spirited matches among Dragons, Eagles, Thunder Throws, Power Women, DTown Dazzlers, Strikers, Mavericks, Exton Aquad, and Power Girls creating a lively and competitive atmosphere.









ఉత్తర అమెరికా తెలుగు సంఘం
Telugu Association of North America
Our Youth are Our Heritage




ఉత్తర అమెరికా తెలుగు సంఘ
Telugu Association of North America




స్వాగతం సుస్వాగతం
Telugu Association of North Am
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA
ఉత్తర అమెరికా తెలుగు సంఘము




ఉత్తర అమెరికా తెలుగు సంఘ
Telugu Association of North Ameri
ఉత్తర అమెరికా తెలుగు సంఘము


ఉత్తర అమెరికా తెలుగు సంఘ
Telugu Association of North America




ఉత్తర అమెరికా తెలుగు సంఘ
Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము









***TANA Mid-Atlantic 2025 Women's Throwball Tournament Champions***

**Power Women Team:** Kalpana Doppalapudi, Dia Bhargav, Shruthi Anantha-raman, Leela Dontukurti, Chaithanya Nagaraju, Sudha Varkur, Deepti Pola, Lakshmi Pooja Chitturi, Sudarshini Sangla-pore Venugopal

**Runners-Up: Dragons Team** – Anu Soundararajan, Nandhini Janarthanan, Shethra Santhanam, Madhu Magesh, Divyatejaswini Tirumalasetty, Reeshma Dommaraju, Priya Mohan, Vaidehi Nagilla, Amritha Senthilkumar, Gayathri Sabarish.

At the closing ceremony, Dr. Naren Kodali, Ravi Potluri, Phani Kantheti, Venkat Singu, Sai Bollineni and the Mid-Atlantic team presented trophies and volunteer certificates.

In their remarks, Dr. Kodali applauded the dedication and sportsmanship of all athletes and volunteers, while Ravi Potluri emphasized TANA's mission of empowering women, fostering youth leadership, and strengthening community spirit through sports and service. Phani Kantheti expressed heartfelt thanks to all participants, volunteers, and sponsors for making the event a grand success.

# న్యూయార్క్‌లో ఇండియా డే వేడుకలు ఆకట్టుకున్న తానా




ప్రపంచములో అతి పెద్దదయిన న్యూయార్క్ ఇండియా డే పెరేడ్ వేడుకలో తానా నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తానా నాయకులు 'జీరో ప్లాస్టిక్' సందేశాన్ని తెలియజేస్తూ, ఉత్సాహంగా జెండాలను ఊపుతూ 85 డిగ్రీల వేడిలో రెండు మైళ్ల దూరం నడిచారు. వారి స్ఫూర్తి, అంకితభావం సమాజం మరియు మాతృభూమిపట్ల వారి ప్రేమను ప్రతిబింబించాయి. 50 వసంతాలకు చేరువవుతున్న తానాని చూడగానే జనసందోహం తమ ఆనందాన్ని అభివాదంతో చేతులు వూపుతూ వ్యక్తపరిచారు. న్యూయార్క్‌లో జరిగిన ఈ పెరేడ్‌కి గ్రాండ్ మార్షల్స్‌గా పాన్ ఇండియా స్టార్స్ విజయ దేవరకొండ, రష్మిక హాజరయ్యారు, మండుటెండలో నవ్వుతూ అందరకి వారు అభివాదం చేశారు.

తానా ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ ఓరుగంటి, సతీష్ మేక ముందు తరానికి అందించే కార్యక్రమాలను తెలియజేశారు. తానా స్పెషల్ ప్రాజెక్ట్స్ కోఆర్డినేటర్ నాగ పంచుమర్తి ఆడంబరానికి పోకుండా దాతలు ఇచ్చే ప్రతి పైసా ప్రాజెక్టులకు నిస్వార్ధముగా వినియోగిస్తున్నామని విన్నవించారు. తానా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్,









అమెరికన్ స్కూల్ కమిటీ సభ్యులు కృష్ణప్రసాద్ సోంపల్లి ఇంటర్నేషనల్ ఈవెంట్స్‌లో కేవలం పాల్గొనటమే కాకుండా మన సమాజానికి స్ఫూర్తినిచ్చే సమర్థవంతమైన ప్రదర్శన దాని ప్రాముఖ్యము గూర్చి విడమర్చి చెప్పారు. పెరేడ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి న్యూయార్క్ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు, న్యూజెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ సుధీర్‌చంద్ నారెపులేపు, న్యూ ఇంగ్లాండ్ రీజినల్ కోఆర్డినేటర్ మౌనిక మణికొండ, వాలంటీర్స్ నిశాంత్ కొల్లి, సాయి మిన్నకంటి, వినయ్ కూచిపూడి, రావు యలమంచలి, ప్రసాద్ కోయ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్బ్రస్ శిఖరం పై తానా విశ్వ గురుకులం పతాకం




తానా విశ్వ గురుకులం పతాకంను తానా బోర్డ్ డైరెక్టర్లు నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి, జానీ నిమ్మలపూడి రష్యాలోని ఏడు శిఖరాల్లో అత్యంత ఎత్తైన పర్వతమైన ఎల్బ్రస్ శిఖరం (Mount Elbrus) పై ఎగురవేశారు.

అమెరికాలో మొట్టమొదటిసారిగా వాల్మీకి రామాయణం తెలుగులో బోధించడానికి తానా సన్నాహాలను పూర్తి చేసుకున్న సందర్భంలో ఈ పతాకాన్ని ఎగురవేసి తానా చేస్తున్న కార్యక్రమాన్ని అందరి దృష్టికి తీసుకువచ్చారు.

విశ్వ గురుకులంలో వాల్మీకి రామాయణం తరగతులు సెప్టెంబర్ నుంచి మొదలవుతున్నాయి. ధర్మం అంటే కర్తవ్యాలను నిబద్ధతతో, నైతికతతో నిర్వహించడం. ఈ ధర్మగుణాలను నేటి తరంవారికి అందించాలనే ఉద్దేశంతో రామాయణం వంటి ఇతిహాసాల్లోని విలువ లను పరిచయం చేసే కథా ప్రయాణం ఇది అని తానా నాయకులు తెలిపారు.

5-14 వయస్సుకల పిల్లలకు ఒక సెషన్, 14 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు మరో సెషన్ ఏర్పాటుచేశారు. అలాగే 18 సంవత్సరాల వయస్సు కలవారికి నేటి జీవనవిధానానికి రామాయణ పాఠాలను నేర్పనున్నారు. ఇలా మంచి విషయాలను బోధించే ఈ విశ్వగురుకులంలో చేరాల్సిందిగా తానా నాయకులు తెలుగు కమ్యూనిటీకి విజప్తి చేశారు. ఆసక్తి గలవారు ఇక్కడ https://events.tana.org/event/viswa-gurukulam-2025 నమోదు చేసుకోగలరు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

"To identify and address social, cultural and educational NEEDS of North American Telugu Community in particular and Telugu people in general"

26233 Taft Rd Novi, MI 48374 - info@tana.org


Please Subscribe to TANA Youtube Channel: https://www.youtube.com/TANAsocial

# TANA Gurukulam's information session

We are excited to host an informational session about our Viswa Gurukulam కథామృతం — a one-year program focused on imparting moral values from the Ramayana.

Join us on the following Zoom link to learn more about this inspiring journey that helps children cultivate timeless values such as: Love (Prema), Sacrifice (Tyagam), Righteousness (Dharma), and Ethics (Naitikata).

Session Dates & Time:
Today Tuesday, Sept 16th at 5:00 PM PST
&
Saturday, Sept 20th at 5:00 PM PST

Program Highlights:

✅ Regular Batches – No reading or writing skills in Telugu required.

✅ Special Batches – For students who have completed Telugu courses in any Telugu Paatasala or Telugu Badi, helping them stay connected with the language.

## Join Zoom Meeting

https://us06web.zoom.us/j/81702673750?pwd=BBWFIa2T5nQFuso7pcXf632GgUDzBh.1

Zoom ID: 817 0267 3750
Passcode: 999




**Dr. NAREN KODALI**
President

**SRINIVAS LAVU**
EVP

**More info:**

**RAJANI MARAM (301) 537 - 5001**
viswagurukulam@tana.org

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# Gurukulam Open House

## రామాయణం

**నైతికవిలువల తరగతులు**

**(ఇతిహాసాలలోని కధామృతం)**

**Dates : Tuesday, Sept, 16th**
**Saturday, Sept, 20th**

**Time : 5:00 PM PST**
**7:00 PM CST**
**8:00 PM EST**



**కధామృతం తరగతులు**

Classes focused on Dharma and moral values from the Ramayanam

**Regular Batches**
No reading or writing skills in Telugu required.

**Special Advanced Batches**
For students who have completed Telugu courses in any Telugu Paatasala or Telugu Badi, helping them stay connected with the language.

**Join us on Zoom for a Curriculum Overview**

**Zoom ID: 817 0267 3750 - Passcode: 999**

**Dr. NAREN KODALI**
President

**SRINIVAS LAVU**
EVP

**More info:**

**RAJANI MARAM (301) 537 - 5001**
viswagurukulam@tana.org

# తానా ఆన్‌లైన్ ఏపీ కాలిక్యులస్ సమ్మర్ క్యాంప్ సక్సెస్

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) న్యూయార్క్ బృందం ఆధ్వర్యంలో 15 ఏళ్లు, అంతకు పైబడిన హైస్కూల్ విద్యార్థుల కోసం ఆన్‌లైన్ ఏపీ కాలిక్యులస్ సమ్మర్ క్యాంప్ అద్భుతంగా నిర్వహించారు. సుమారు 100 మందికి పైగా హైస్కూల్ విద్యార్థులకు ఈ కార్యక్రమంలో విలువైన శిక్షణ లభించింది. విద్యార్థులలో ప్రాబ్లం సాల్వింగ్, అనలిటికల్ నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తానా ప్రెసిడెంట్ నరేన్ కొడాలి, కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని సహాయ సహకారాలతో ఈ కోర్సును రూపొందించారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, స్వతంత్రంగా నేర్చుకునే తత్వాన్ని పెంపొందించేలా ఈ కోర్సును తీర్చిదిద్దారు.

ఆగస్టు 5, 6, 12, 13, 19, మరియు 20 తేదీలలో ప్రతి మంగళ, బుధవారాల్లో సాయంత్రం 6:00 నుండి 7:30 EST (యూరోపియన్ స్టాండర్డ్ టైం) వరకు ఆరు సెషన్లలో, విద్యార్థులకు తొమ్మిది నుండి పది గంటలపాటు క్లాసులు జరిగాయి. ఈ తరగతుల్లో ప్రీ-కాలిక్యులస్, కాలిక్యులస్, లిమిట్స్, డెరివేటివ్స్, డెరివేటివ్స్ యొక్క అనువర్తనాలు, ఇంటిగ్రల్స్, వాటి అనువర్తనాలతో సహా అనేక అంశాలను శ్రీ మహాన్ మాలెపాటి బోధించారు. భవిష్యత్ అవసరాల కోసం తానా అన్ని సెషన్లను రికార్డ్ చేసి విద్యార్థులకు అందించింది.

విద్యార్థులపై ఈ కార్యక్రమం చూపిన సానుకూల ప్రభావం చూస్తే చాలా సంతోషంగా ఉందని తానా న్యూయార్క్ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు అన్నారు. “ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు దిలీప్ ముసునూరి, శ్రీనివాస్ నాదెళ్ల, ప్రసాద్ కోయికి, అలాగే మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహించిన కమ్యూనిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ విజయం విద్యపట్ల మన సమాజం చూపిస్తున్న నిబద్ధతకు నిదర్శనం,” అని ఆయన పేర్కొన్నారు.





www.techinsuranceinc.com

TIA

TECH INSURANCE AGENCY

EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

HEALTH INSURANCE FOR CORPORATIONS

VISITORS INSURANCE

BUSINESS INSURANCE

COMMERCIAL PROPERTY INSURANCE

# PROTECT THE THINGS THAT MATTER MOST!

MURALI TALLURI
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com



(512) 917-8686
Fax:1-512-829-3488
murali@techinsuranceinc.com

Contact Us: 10000 Gattis School Rd Unit 250,
Round Rock ,TX,78664

❖ ఆచారం షణ్ముఖాచారి



# తెలుగు సినీ భాగవత రుద్రుడు ఈ సదాశివ శివశంకరుడు

***తెలుగు సాహితీలోకానికి ప్రాపంచిక దృక్పథంతోపాటు భౌతిక దృక్పథాన్ని పరిచయం చేసిన అభ్యుదయ సాహితీ సముద్రుడు 'ఆరుద్ర' అనే భాగవతుల సదాశివ శంకరశాస్త్రి. ఒంటిచేత్తో 13 సంపుటాల 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం' రచించి, భాషాసేవ చేసిన కృషీవలుడు. 'త్వమేవాహం', 'కూనలమ్మ పదాలు', 'సినీవాలి' వంటి కవితల నుంచి డిటెక్టివ్ కథల దాకా; 'సాలభంజికలు', 'రాదారి బంగాళా' వంటి నాటక సాహిత్య ప్రక్రియ నుంచి 'ఆరుద్ర వ్యాసపీఠం', 'వేమన్న వాదం' వంటి వ్యాస సంపుటాలు; 'వెన్నెల-వేసవి' (తమిళ కావ్యం 'కళింగత్తుపరణి') వంటి అనువాద రచనల నుంచి 'కొండగాలి తిరిగింది' వంటి సినీ సాహిత్యం దాకా ఆరుద్ర కలం ముద్రలు పడని సాహిత్యం లేదు. చదరంగం, ఇంద్రజాలం, భరతనాట్యం వంటి విభిన్నరంగ రచనలలో కలం దూర్చని సందర్భమే లేదు. "ఛందస్సులతో అడ్డమైన చాకిరీ అందంగా చేయించుకోగల సంవిధాన విధాత ఆరుద్ర" అని మహాకవి శ్రీశ్రీ చేత ప్రశంసల నందుకున్న ఈ అంత్యప్రాసల ఆరుద్ర సినీరంగానికి అందించిన సేవలు అనర్ఘం. ఆగస్టు 31న ఆరుద్ర శతజయంతి సందర్భంగా ఆయన సినీ సేవలకు నీరాజన మిస్తూ ఆ అనర్గళ సాహితీమూర్తిని సంస్మరించుకుందాం.***

## సినిమాలో 'వాలి'

చిత్రపరిశ్రమకు రాకముందు ఆరుద్ర రాయల్ విమానదళంలో బొంబాయి, మద్రాసు యూనిట్లలో గుమాస్తాగా 1943 నుంచి 1947 వరకు పనిచేసారు. ఆరుద్రకు సినిమాలంటే ఎంతో ఇష్టం. రోజుకో ఇంగ్లీష్ సినిమా చూసేవారు. వాటిల్లో కౌబాయ్ చిత్రాలు ఎక్కువగా ఉండేవి. బహుశా అందువల్లే కావచ్చు తెలుగులో తొలి కౌబాయ్ చిత్రం కృష్ణ నటించిన మోసగాళ్లకు మోసగాడు ఆయనే రచించారు. 1947లో మద్రాసుకు మకాం మార్చి ఒక సంవత్సరం పాటు 'ఆనందవాణి' పత్రికకు సంపాదకత్వం వహించారు. 1950లో కడారు నాగభూషణం నిర్వహించే రాజేశ్వరి ఫిలిం కంపెనీలో చేరడంతో ఆరుద్ర సినీ రంగ ప్రస్థానం ప్రారంభమైంది. అక్కడ సహాయ దర్శకునిగా, రచయితగా సినిమాకు కావాల్సిన హంగులన్నీ ఆరుద్ర సమకూర్చుతూ వుండేవారు. ఆ కంపెనీ నిర్మించిన సౌదామిని జానపద ద్విభాషా చిత్రం కోసం ఆరుద్ర 'చూలాలు సీతమ్మ కానలకు నడచె...' అనే పాట రాసారు. కానీ, తెలుగుభాషా సంప్రదాయం తెలియని సంగీత దర్శకుడు ఎస్.వి. వెంకట్రామన్ 'మాండు'రాగంలో మట్లు కడితే ఆరుద్ర పాట అందులో ఇమడకపోవడంతో సముద్రాల చేత 'కుందరదనా వినవే రామకథ- రాకేందు వదనా వినవే లోకాభి రామకథ...' అని మార్చి రాయడం జరిగింది. సౌదామినిలో ఆరుద్రే మరికొన్ని పాటలు రాసినా క్రెడిట్స్ మాత్రం సముద్రాలకే దక్కాయి. పాటలే కాదు, ఆ సినిమాకి సింహభాగం డైలాగులు కూడా ఆరుద్ర రాసినవే. తరవాత హెచ్.ఎం.రెడ్డి నిర్దోషి సినిమాలో ఆరుద్ర రాసిన పాటను వాడుకున్నారు. కానీ పాట మాత్రం శ్రీశ్రీ పేరిట చలామణి అయింది. 9 డిసెంబరు 1950న విడుదలైన పక్షిరాజా వారి బీదలపాట్లు సినిమాలో ఆరుద్ర రాసిన పాటలకు వెండితెర సాక్ష్యంగా నిలవటంతో 'ఓ చిలుకరాజా నీ పెళ్లెపుడయ్యా- నీ పెళ్లికి నాట్యం చేస్తా...' అనే పాటను ఆయన తొలిపాటగా గుర్తించారు. ఈ పాటకు వర్ణమెట్టు కట్టింది నాగయ్యగారే అయినా ఎస్.ఎం సుబ్బయ్యనాయుడు, అశ్వత్థామ పేర్లు తెరపై కనపడతాయి.

### *దశ తిప్పిన ప్రేమలేఖలు*

1953లో ఆరుద్రకు ఘంటసాల స్వయంగా నిర్మించిన పరోపకారం స్ట్రెయిట్ చిత్రానికి తొలి అవకాశం రాగా, హిందీ షోమాన్ రాజకపూర్ సినిమా 'ఆహ్'కి తెలుగు అనువాద చిత్రంగా వచ్చిన ప్రేమలేఖలు కు మాటలు, పాటలు రాసే అవకాశం దొరికింది. ప్రేమలేఖలు సినిమా ట్రాక్ ఛేంజ్ చిత్ర మైనా దానిని డబ్బింగు సినిమాగానే జనం గుర్తిం చారు. ఆ సినిమా మంచి హిట్ కావడంతో నిర్మాతలు ఆరుద్రను డబ్బింగు రచయితగా మార్చేసి వందలకొద్దీ డబ్బింగు చిత్రాలకు పని చేయించుకున్నారు. ఆహ్ హిందీతోబాటు, తెలుగు, తమిళ భాషల్లో ట్రాక్ ఛేంజ్ చిత్రంగా నిర్మించారు. ఇందులో పాటలు మాత్రం మూడు భాషల్లోనూ వేటికవే విడివిడిగా రికార్డు చేసారు. మాటలు మాత్రం ట్రాక్ మార్పిడి ద్వారా రికా ర్డింగు చేసారు. ప్రేమలేఖలు సినిమాకి బొంబాయిలో కూర్చొని మాటలు రాయడానికి ఆరుద్రకు కేవలం వారంరోజులు పడితే, పాటలకు మాత్రం మూడు విడతల్లో ఆరు నెలలు పట్టింది. హస్రత్ జైపురి, శైలేంద్రలు రాసిన పాటల్ని రాజకపూర్ ఓకే చేసాక మాత్రమే తెలుగు, తమిళ వర్షన్ల పాటల రచనకు ఉపక్రమించాల్సి రావడంతో జాప్యం జరిగింది. తెలుగులో ఆరుద్ర రాస్తే తమిళంలో కణ్ణదాసన్ పాటలు రాసారు. ఈ సినిమాకి హస్రత్ జైపురి, శైలేంద్రలతో ఆరుద్ర పనిచెయ్యడంతో ట్యూన్లు కట్టే రహస్యాలు, అంత్యప్రాస మెళకువలు, సన్నివేశాల కిటుకులు బాగా వంటబట్టాయి. హిందీ మాతృక 'జానే న నజర్, పెహచానే జిగర్...' పాటను 'నీవెవ్వరివో చిరునవ్వులతో...' అంటూ నేటివిటీకి దగ్గరగా ఉండేలా స్వేచ్ఛానువాద పాటగా మలిచారు. అంతేకాదు ఆరుద్ర తెనిగించిన ఈ సినిమా పాటలు లిప్ మూవెంట్‌కు కచ్చితంగా సింక్ కావడం ముఖ్యంగా చెప్పుకోవాలి. ఉదాహరణకు, 'మేరా అంగ్ అంగ్ ముస్కాయా...' అనే లైనుకి 'మది పొంగి పొంగి పులకించే...' అంటూ రాయటం ఆరుద్ర గొప్ప తనం. అలాగే 'ఝుణన్ ఝుణన్ ఝుణన్ ఝుణన్ ఘుంఘుర్వా బాజే...' పాటను 'ఘల్లు ఘల్లు ఘల్లు ఘల్లు గజ్జెల సంగీతం...'గా; 'ఆజారే అబ్ మేరా దిల్ పుకారా...' పాటను 'రారాదా మది నిన్నే పిలిచే కాదా...' గా; 'రాజాకి ఆయేగి బారాత్ రంగీలి హోగి రాత్...' పాటను 'పందిట్లో పెళ్లవుతున్నాది, కనువిందవు తున్నాది...'గా; 'యేషామ్ కి తన్హాయియా-ఐసె మై తేరాఘమ్...' పాటను 'ఏకాంతమూ సాయంత్రమూ ఎద నీకై వేగేనూ...' అంటూ అర్థవంతంగా రాసారు. ఆరుద్ర పాటలన్నీ డబ్బింగు పాటల్లా వుండకపోవ డానికి కారణం సందర్భోచితమైన పదాల అల్లికతో అనువదించడమే!

మోడరన్ థియేటర్స్‌వాళ్లు తమ తమిళ సినిమా లన్నిటినీ ఆరుద్ర ముందు పెట్టి, అనువాదానికి పని కొచ్చే వాటిని ఎంపిక చెయ్యమన్నారు. తమిళంలో సావిత్రి నటించిన మహేశ్వరి సినిమాని ఎంపికచేసి *రాణీ రంగమ్మ* పేరుతో డబ్ చేసి *ఆలీబాబా 40 దొంగలు* సినిమాకన్నా ముందే విడుదలచేస్తే, అది విజయవంతమైంది. అనువాద పర్వంలో ఆరుద్రకు పేరు తెచ్చిపెట్టిన మరోచిత్రం మురిపించే మువ్వలు. తమిళంలో *కొంజుం సెలంగై* పేరుతో వచ్చిన ఈ



సినిమాకు ఎస్.ఎమ్. సుబ్బయ్యనాయుడు సంగీత దర్శకుడు. అందులో 'సింగార వేలనే దేవా...' పాటను ఆరుద్ర 'నీ లీల పాడెద దేవా-మనవి ఆలించ వేడెద దేవా...'గా రాయగా ఎస్. జానకి అద్భుతంగా పాడింది. ఆమె ఎక్కడ కచ్చేరి చేసినా ఈ పాట తప్పనిసరిగా పాడేవారు. ఘంటసాల నిర్మించిన పరోపకారం సినిమా విషయానికొస్తే, అది బెంగాలీలో దేవకీబోసు నిర్మించిన సినిమాకి స్వేచ్ఛానుకరణ. 'పరోపకారాయ పుణ్యాయ-పాపాయ పరిపీడనం...' అనే ఆర్యోక్తి నేపథ్యంలో సాగే యీ సినిమాలో సంగీతానికి చక్కని అవకాశముండటంతో పాటలు బాగా కుదిరాయి. ఒకే సిట్టింగులో ఆరుద్ర మూడేసి పాటలు రాస్తుంటే, ఘంటసాల వెంటనే వాటికి మట్లు కట్టేవారు. ఈ సినిమాలో ఆరుద్ర చిన్న బిచ్చగాడి పాత్ర కూడా వేశారు. పరోపకారం విజయవంతం కాక పోవడంతో ఆరుద్ర రచనా ప్రతిభకు గుర్తింపు రాలేదు.

### పురాణ పాటలపై సాహిత్యవిహారం

చాగంటి సోమయాజులు (చాసో), శ్రీశ్రీల మార్క్సిస్టు భావాలు ఆరుద్ర కవితాధోరణిలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయనే మాట నిజం. అటువంటి ఆరుద్ర, పౌరాణిక సినిమాలకు అద్భుతమైన పాటలు రాసారు. చెంచులక్ష్మి సినిమాలో నారదుడికి రాసిన 'కరుణాల వాలా, ఇది నీకు లీలా-అంతయును వింత, పొగడగ నేనెంత...' అనే పల్లవితో సాగే పాటలో నారదుడు ప్రవేశించే ప్రతిసారీ, సందర్భోచితంగా ఉండేలా చరణాలు రాసారు. 'పరసతులను చెరబట్టే అంధుడు-ఆ సురలోకం పాలించే ఇంద్రుడు: పదవిమీద ఆశచేత ప్రభువాయెను పశువు-పాపం తననేమిచేసె కడుపులోని శిశువు...' అంటూ అంత్య ప్రాసలతో ఆడుకున్నారు. 'శ్రీ వేంకటాచలవాసా-నిను సేవింతుమో శ్రీనివాసా...'(*శ్రీవెంకటేశ్వర వైభవం*), 'నారాయణ నీ లీలా నవరసభరితం...' (*బాల భారతం*),'వెడలెను కోదండపాణి...'; 'సీతారాముల కల్యాణం-చూచినవారిదె వైభోగం...' (*సంపూర్ణ రామాయణం*), 'పలుకే బంగారమాయెరా కోదండ రామా...' (*అందాలరాముడు*), 'మేలుకో శ్రీరామ-మేలుకో రఘురామ', 'శ్రీయుతమౌ శ్రీరామనామం జీవామృతసారం...' (*శ్రీ రామాంజనేయ యుద్ధం*), 'నోము పండింది మా నోము పండింది కృష్ణా'... (యశోదకృష్ణ), 'శ్రీ కాళహస్తీశ్వరా హరహర-కరుణించి నను బ్రోవరా...' (భక్త కన్నప్ప), 'శ్రీరామ నామాలు శతకోటి-ఒక్కొక్క పేరు బహుతీపి...' (మీనా), 'జయ మంగళ గౌరీదేవి- దయచూడుము చల్లని తల్లీ...' (ముద్దుబిడ్డ) పాటలు ఇందుకు నిదర్శనాలు.

### నిషా పాటల ఖుషీ హేల

హాలీవుడ్, బాలీవుడ్ సినిమాల ప్రభావ ప్రవాహంలో పడి తెలుగు సినిమాల్లో కూడా క్లబ్ డ్యాన్సుల జోరు, నిషా పాటల ఖుషీలు ఎక్కువై నాయి. అటువంటి సందర్భాలకు పాటలు రాసేందుకు నిర్మాతలు, దర్శకులు ఆరుద్రనే సూచించేవారు. ఆండ్రూ సిస్టర్స్ ఆలపించిన 'డ్రింకింగ్ రమ్ అండ్ కోకాకోలా' స్ఫూర్తితో ఆరుద్ర 'ఏస్కో కోకాకోలా-తీస్కో రమ్ము సారా...' అని రౌడీలకు రౌడీలు సినిమా కోసం ఆరుద్ర పాట రాసారు. అలాగే దేవుడు చేసిన మనుషుల్లో రమేష్‌నాయుడు వరసలు కట్టిన 'మసక మసక చీకటిలో మల్లెతోట వెనకాల...' పాట వంటి క్లబ్ సాంగ్ తదనంతర కాలంలో రాలేదనే చెప్పాలి. ఇంకా చెప్పుకుంటే 'డైమన్ రాణీ గులాబి బుగ్గ నీదే' (నేరం నాదికాదు ఆకలిది), 'ఏస్కో బుల్లోడా నాటు సారాయి...' (చైర్మన్ చలమయ్య), 'రా రమ్మంటే రారా- నీ భరతంపడతారా...' (*అందరూ దొంగలే*) 'డేగలాగావస్తా, తూనీగాలాగావస్తా' (కన్నతల్లి), 'తాగాలి రమ్ మనమందరం...' (దేవుడమ్మ), 'ఏస్కో నారాజా ఏస్కో- ఆకేస్కో, వక్కేస్కో, ఆపైన చూస్కో...' (చిట్టి తమ్ముడు), 'తాగినోడి మాట మంచినీళ్ల మూట...' (కొరడారాణి) 'మొదటి పెగ్గులో మజా-వేడి ముద్దులో నిషా...' (శ్రీమంతుడు) 'తకిట దిమితక తైతై తమాషా మైకం...' (మోసగాళ్లకు మోసగాడు) వంటి మైకం పాటలు ఆరుద్ర సాహిత్యపాదిలో కోకొల్లలు.

### అనుపమ గీతాలు

అనుపమ బ్యానర్ కింద తిలక్ నిర్మించిన సినిమాల్లో పాటలకు ఒక ప్రత్యేకత వుంది. అది ఆరుద్ర-పెండ్యాల-తిలక్‌ల సంయుక్త సంజనితం.

ముద్దుబిడ్డ సినిమాలో 'చూడాలని ఉంది అమ్మా చూడాలని వుంది...' పాట దీక్ష సినిమాలో ఆత్రేయ రాసిన 'పోరా బాబూ పో...' పాటకు దగ్గరగా వుంటుంది. అందులోనే ఆరుద్ర రాసిన 'ఎవరు కన్నారు, ఎవరు పెంచారు నవనీతచోరుని, గోపాల బాలుని...' పాట మల్లాది రామకృష్ణశాస్త్రికి ఎంతో ఇష్టమైన పాట. హైదరాబాదుని రాజధానిగా నిర్ణయించక పూర్వం కళాత్మకంగా వర్ణిస్తూ రాసిన 'ఇదేనండి ఇదేనండి భాగ్యనగరం-మూడుకోట్ల ఆంధ్రులకు ముఖ్య పట్టణం...' పాటను ఎం.ఎల్.ఏ సినిమాకోసం ఆరుద్ర రాసారు. అదే చిత్రంలో ఎస్. జానకిని పరిచయం చేస్తూ ఘంటసాల గళం కలిపిన 'నీఆశ అడియాస-చేజారే మణిపూస...' పాట విననివారు ఆ తరంలో ఎవరూ వుండరనేది నిర్వివాదాంశం. మరో పాట 'జామిచెట్టు మీదనున్న జాతి రామ చిలుక-ఎంతో ముచ్చట పడినా నాపై ఎందుకు నీకీ అలుక...' కూడా అందమైనదే. అత్తా ఒకింటి కోడలే సినిమాలో జగ్గయ్య, గిరిజ కోసం ఆరుద్ర రాసిన 'పైలాపైలా పచ్చీసు, పరువంలోనే లేడీసు-మగాళ్ల తోటి సమానమంటూ ఎక్కారండీ సైకిల్సు...' సరదాగా సాగే పాట. సూర్యకాంతాన్ని భయపెడుతూ జగ్గయ్య పాడే 'జోడుగుళ్ల పిస్తోలు ఠా- నేను ఆడీ తప్పనివాణ్ణి జీహే...' పాటలో 'తొండ ముదిరితే ఊసర వెల్లి-హజం ముదిరితే హళ్లికిహళ్లి...' అని ఆరుద్ర చేసిన ప్రయోగాన్ని జనం ఎంత మెచ్చుకున్నారో చెప్పలేం. ఈడూ-జోడూ చిత్రం కోసం రాసిన 'ఇదేమి లాహిరి ఇదేమి గారడీ ఎడారిలోన పూలుపూచి ఎంత సందడి...' పాటను మహాబలిపురంలో చిత్రీకరిస్తూ వుండగా అక్కడికొచ్చిన జపాన్ దేశపు సాంస్కృతిక బృందం, ఆ పాటను మళ్లీ మళ్లీ ప్లే చేయించుకొని విన్నారట. ఇక ఉయ్యాల-జంపాల చిత్రంకోసం ఆరుద్ర రాసిన 'ఓ పోయే పోయే చినదానా, నీ తీయని మనసు నాదేనా, కలలో పూచిన కమ్మని ప్రేమ కాయా పండా నెరజాణా...'; 'ఏటిలోని కెరటాలు ఏరు విడిచిపోవు-ఎదలోపలి మమకారం ఎక్కడకీ పోదు...'; 'నీలోన ఊగె, నాలోన ఊగె-చూడచక్కనీ ఊయలొక్కటి- ఉయ్యాలా జంపాలా...'; 'కొండగాలి




తిరిగింది-గుండె ఊసులాడింది, గోదావరి వరదలాగా కోరిక చెలరేగింది...' పాటలు అజరామరాలే. అదే సినిమాలో హిందీ ట్యూనుతో ఒక పాటుంది. జంగ్లీ సినిమాలో 'చాహే కోయి ముఝే జంగ్లీ కహే...' అనే ఆ పాటను స్ఫూర్తిగా తీసుకొని 'దాచిన దాగదు వలపు-ఇక దాగుడుమూతలు వలదు, చక్కనీ కోపము చల్లనీ తాపము ఎందుకు మనలో మనకు...' అని ఆరుద్ర పాటగా మలిచారు. నాస్తిక సిద్ధాంతాన్ని నమ్మే ఆరుద్ర ఉయ్యాల-జంపాల చిత్రం కోసం రాముడిమీద 'అందాల రాముడు ఇందీవర శ్యాముడు ఎందువలన దేముడు...' అనే ఒక పాట రాసారు. 'శ్రీరామచంద్రుడు దేవుడు...' అంటూ టీచర్ విద్యార్థులకు బోధిస్తుంటే 'ఆయన దేవుడెందుకు అయ్యాడు...' అని పిల్లలు ప్రశ్నిస్తారు. దానికి ఆమె పాట రూపంలో జవాబిస్తుంది. 'తండ్రి మాటకై పదవుల త్యాగమే జేసెను-తన తమ్ముని బాసకై తాను బాధ పొందెను: అనుభవించదగిన వయసు అడవి పాలు జేసెను-అడుగు పెట్టినంతమేర ఆర్యభూమి

జేసెను: ధర్మపత్ని చెరబాపగ దనుజుని దునుమాడెను-ధర్మము కాపాడుటకా సతినే విడనాడెను...' అని పాడుతూ ప్రతి చరణం చివర 'అందాల రాముడు, ఇందీవర శ్యాముడు, ఇనకులాబ్ధి సోముడు అందువలన దేముడు...' అని సోదాహరణంగా పిల్లలకు సంశయనివృత్తి చేస్తుంది. కోలాటం పాటగా ఇదో అద్భుత ప్రక్రియ. ఆరుద్ర కృష్ణుడి మీద కూడా కృష్ణ ప్రేమ చిత్రంలో ఇలాంటి ప్రయోగమే చేసారు. రాధకు, చెలికత్తె చంద్రావళికి మధ్య జరిగే సంవాదంగా ఆ పాటను ఎస్. వరలక్ష్మి, జిక్కి పాడారు. రాధ 'నవనీత చోరుడు, నందకిశోరుడు అవతార పురుషుడు దేవుడే...' అంటే 'తెలియని మూఢులు కొలచినవాడు ఎటువంటివాడు భగవానుడే...' అని ఉడికిస్తుంది సఖి. 'పసి వయసునందే పరిపరి విధముల ప్రజ్ఞను చూపిన మహనీయుడే...' అనేది రాధ జవాబు. 'కోనేట యువతుల స్నానాలుచేయ, కోకల దొంగ మొనగాడటే...' అనే సఖియ ప్రశ్నకు 'పడతులకపుడు పరమార్ధ పథము భక్తిని నేర్పిన పరమాత్ముడే- పదునాల్గు జగములు పాలించువాడే ప్రత్యక్ష దైవము శ్రీకృష్ణుడే...' అంటూ రాధ జవాబిస్తుంది. ఆ మాటకు 'ఎదురేమిలేని పదవి లభిస్తే ఎటువంటివాడైనా భగవంతుడేలే...' అంటూ చంద్రావళి దెప్పి పొడవటం కొసమెరుపైతే, తరవాత వచ్చే సీక్వెల్ పాటలో చంద్రావళే కృష్ణుని భగవంతునిగా కొలవడం ఆరుద్ర ముద్ర. ఇలా అనుపమ తిలక్ కె. కాకుండా మరెందరో నిర్మాతలకు తన కలం పస నిరూపించిన అసాధారణ ప్రతిభాశాలి ఈ ఆరుద్ర పేరుతో పిలవబడిన సదాశివ శంకరశాస్త్రి.

### హాస్య రచనాధురీణ

ఆరుద్ర హాస్యగీతాల శైలి విలక్షణంగా వుంటుంది. గుత్తా రామినీడు సినిమా మా ఇంటి మహాలక్ష్మిలో ప్రేమలో పడిన ప్లీడరు గుమాస్తా రమణారెడ్డికి ఆరుద్ర ఒక పాట రాసారు. ఎంత ప్రేమలో పడినా కోర్టు భాషా పదజాలం పరిధిలోనే ఆ పాట వుంటుంది. 'నువ్వంటేనే నాకు మోజు-అలా రాసిస్తానే దస్తావేజు-మీనులాంటి నీ కన్నులు అమీనై-జామీను లేని నా మదిని జప్తు చేసినై నీ మనసు నీ హృదయం ఎక్స్ పార్టీలై తీసుకున్నాయ్ డిక్రీనీ నాపై...' అంటూ సాగుతుంది. అలాగే అక్కా-చెల్లెళ్లు సినిమాలో ఇంద్రజాలికుని వేషం కట్టిన రమణారెడ్డి కోసం 'ఇండియాకు రాజధాని ఢిల్లీ-నా గుండెల్లో ప్రేమరాణి లిల్లీ...' అంటూ మరో పాట రాసి నవ్వులు కురిపించారు. జగపతి రాజేంద్రప్రసాద్ తొలి ప్రయత్నంగా నిర్మించిన అన్నపూర్ణ సినిమాలో 'ఎన్నాళ్లె నదిరో మావయ్యా ఎప్పుడు వచ్చావురో, మావయ్యా ఎన్నాళ్లుంటావురో...' అనే పాటను జైలు నుంచి బయటకు వచ్చిన రమణారెడ్డిని ప్రశ్నించేదిగా ఆరుద్ర మలిచారు. అందులోనే రేలంగి కోసం రాసిన మరొక అద్భుతమైన పాట 'వగలాడి వయ్యారం బలే జోరు-నీ వయ్యారం ఒలికించు ఒన్సు మోరు...'లో 'కోరుకున్నదిచ్చుటలో కొద్దిగా లేటు-కోపమేల ఇదేకదా నా పొరబాటు...' అని రేలంగి చెబుతుంటే, 'పొరబాటులు చేయుటే తమకలవాటు, అయినా ఇమ్మంటారు హృదయంలో చోటు...' అంటూ గిరిజ జవాబివ్వడం సరదాగా వుంటుంది. ఇక అత్తా ఒకింటి కోడలే సినిమాలో చదలవాడ కుటుంబరావు, సీత పని మనుషులుగా వుంటారు. వారిద్దరి మధ్య వచ్చే తడిక బేరం పాటను 'మాయదారి కీచులాట మా మధ్య వచ్చింది-రాయబారం చెయ్యవే తడికో తడికా...' అంటూ రాసి తడిక రాయబారానికి శ్రీకారం చుట్టారు ఆరుద్ర. ఆరాధన సినిమాలో రేలంగి, గిరిజకు ఆరుద్ర రాసిన రెండు హాస్యగీతాలున్నాయి. 'ఒహోహో మామయ్యా ఇదేమయ్యా బలేబలే బాగా వుందయ్యా-ఇంటిని విడిచి షికారు కొడితే యెంతో హాయి కలదయ్యా...' అంటుంటే రేలంగి 'ఒహోహో అమ్మాయి ఇది కాలేజీ బలేబలే బతికిన కాలేజీ...' అంటూ జవాబిస్తూ చుట్టూ తిప్పడం బాగుంటుంది. మరొకటి 'ఇంగ్లీషులోన మ్యారేజి-హిందీలో అర్ధము షాదీ-ఏ భాషలో ఏమన్ననూ మన తెలుగులోన పెళ్లి...' రెండోది. రెండు పాటలు హుషారుగా నడిచేవే. 'ఆడదాని ఓరచూపుతో జగాన ఓడిపోని ధీరుడెవ్వరో...' అనే క్లబ్ పాట ఆరోజుల్లో ప్రతి యువకుని నోట్లో నానిందే. ఇలాంటి చమత్కారపు పాటలు ఆరుద్ర ఎన్ని రాశారో లెక్కేలేదు.

**కొసమెరుపులో...**

గుత్తా రామినీడు భక్తపోతన సినిమాకోసం ఆరుద్రను శ్రీనాధుడు పాడుతూ వుంటే రాజనర్తకి నృత్యంచేసే సన్నివేశానికి పాట రాయమన్నారు. శ్రీనాధుడి నుడికారాలను ఉపయోగిస్తూ 'నాగరాజ కన్య, జగదేకమాన్య-కమనీయ దివ్యకల్యాణ ధన్య-సెలయేట ఆడి, చిరుబంతి పసుపు-చెలువార కదిలే హరసేవ కొరకు...' అంటూ అద్భుతమైన పాటను ఆరుద్ర రాయగా రాజేశ్వరరావు అంతే అద్భుతంగా స్వరరచన చేసారు. డ్యాన్సు డైరెక్టరు పసుమర్తి కృష్ణ మూర్తి ఆ పాటలో కొన్ని విరుపులు చేర్చితే బాగుంటుందంటే ఆరుద్ర సరేనన్నారు. పసుమర్తి అనేక మార్పులు సూచించడంతో అసలు పాటనే మార్చాల్సిన పరిస్థితి ఎదురైంది. ఆరుద్రకు కోపమొచ్చింది. ఇంకెవరిచేతనైనా పాట రాయించుకోమని కరాఖండిగా చెప్పి, రాసిన పాటను దర్శకుని చేతిలోపెట్టి వెళ్లిపోయారు. అంతే! సినిమాలో ఆరుద్ర రాసిన పాటే ఉండిపోయింది.

ఆరుద్ర గురించి చిన్న వ్యాసంలో చెప్పేందుకు పదాలు చాలవు. ఆయనదో సుదీర్ఘ ప్రస్థానం. సతీతులసి, దక్షయజ్ఞం, కన్నతల్లి, ముద్దుబిడ్డ, అమర సందేశం, కృష్ణప్రేమ, పెంకిపెళ్లాం, పరోపకారం, బాలభారతం, యశోదాకృష్ణ, గూఢచారి 116, అసాధ్యుడు, పెళ్లిపిలుపు, నువ్వా-నేనా, మోసగాళ్లకు మోసగాడు, భలే గూఢచారి, అన్నపూర్ణ, లక్ష్మీనివాసం వంటి ఎన్నో సినిమాలకు కథ, మాటలు, పాటలు సమకూర్చినా; ఉయ్యాల-జంపాల, తూర్పువెళ్లేరైలు, జీవితచక్రం, బావామరదళ్లు, ఈడు-జోడు, దేవాంతకుడు, ఆస్తులు-అంతస్తులు, ఆనంద నిలయం, దేశద్రోహులు, అల్లూరిసీతారామరాజు, ఆత్మీయులు, ఆత్మగౌరవం, పవిత్రబంధం, ఇల్లరికం, ఆంధ్రకేసరి, మిస్టర్ పెళ్లాం, పెళ్లిపుస్తకం, బుద్ధిమంతుడు, డాక్టర్ చక్రవర్తి, మంచిమనసులు, వీరాభిమన్యు, ముత్యాల ముగ్గు, దేవదాసు (కృష్ణ), మీనా, గోరంతదీపం వంటి అసంఖ్యాక సినిమాలకు పసందైన పాటలు రాసినా ఆరుద్ర కలానికి అలుపు రాలేదు.

'సమగ్ర ఆంధ్ర సాహిత్య' రచనకు పూనుకోకుండా వుండివుంటే ఆరుద్ర ఇంకా ఎన్నో రసరంజకమైన పాటలు రాసేవారే! 'నీలి మేఘాలలో-గాలి కెరటాలలో...' (బావామరదళ్లు), 'కొండగాలి తిరిగింది- గుండె ఊసులాడింది...' (ఉయ్యాల-జంపాల), 'జగమే మారినది మధురముగా ఈవేళా...' (దేశద్రోహులు), 'అదిగో నవలోకం వెలసే మన కోసం...' (వీరాభిమన్యు), "మనసే అందాల బృందా వనం...' (మంచికుటుంబం), 'పయనించే మన వలపుల బంగరు నావ...' (బావామరదళ్లు) వంటి ఆరుద్ర భావగీతాలు సరళమైన శైలిలో, భావ గర్భితంగా వుంటాయి. 'గాంధి పుట్టిన దేశమా ఇది...' (పవిత్రబంధం), 'నమోనమో బాపు మాకు న్యాయ మార్గమే చూపు...' (ఎం.ఎల్.ఎ) పాటలు సమాజ శ్రేయస్సుకోసం రాసిన గీతాలు. 'ముత్యమంతా పసుపు ముఖమెంతో చాయా...' (ముత్యాలముగ్గు) తెలుగునాట సాంప్రదాయబద్ధమైన పాట. 'రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా...' (గోరంతదీపం), 'శ్రీరస్తు శుభమస్తు...' (పెళ్లిపుస్తకం) పాటలు కల కాలం గుర్తుండిపోయేవి.




ఇంత మంచి సాహిత్యసేవ చేసినా ఆరుద్రకు రావలసినంత గుర్తింపు రాలేదు సరికదా ఎలాటి పురస్కారమూ దక్కలేదు. కానీ ఆరుద్ర స్థానం అటు సాహిత్యసేవలో, ఇటు సినీరంగసేవలో అసామాన్యమే!!!

*సంచిక అంతర్జాల పత్రిక సౌజన్యంతో*

# మరో ప్రయాణపు జ్ఞాపకాలు







# షిటర్ సత్యం

అతను నాకు పరిచయమైంది ఏడిద నాగేశ్వర్రావుగారింట్లో. ఆయన తియ్యబోయే తాయారమ్మ–బంగారయ్య సినిమాలో స్టిల్ కెమెరామేన్‌గా ఛాన్స్ ఏవన్నా దొరుకుతుందేమో అని అడగడానికొచ్చేడు.

"ఇంతకుముందే సినిమాలు చేసేరు?" అన్నాను.

"దేవదాస్ కనకాలగారి నిజం అనే సినిమా," అన్నాడు.

ఇద్దరం ఆ నాగేశ్వర్రావుగారింట్లోంచి నడుచుకుంటా వెళ్తున్నాం. దారిలో ఒక ముసలాయన కనిపిస్తే నమస్కారం చేసేడు.

ఎవరాయన అంటే చెప్పేడు, కె. విశ్వనాథ్‌గారి తండ్రి సుబ్రమణ్యం గారంట.

ఆర్కాట్ రోడ్‌లో వున్న హోటల్ హాలీవుడ్ అనే మలయాళపోళ్ల హోటల్లో ఇరానీ చాయ్ తాగుతున్నప్పుడు సినిమాటోగ్రఫీ గురించి అతను మాటాడ్తుంటే వింటున్న నేను స్టన్నయిపోతా అలాగుండిపోయేను.

ఇప్పటి ధీరజ్‌బౌడా గురించీ కె.కె. మహాజన్ గురించీ ఒకనాటి ఎమ్.ఏ. రహమాన్, కమల్ ఘోష్‌ల గురించీ వాళ్ల లైటింగ్ స్కీముల గురించీ మాటాడతా, "నిజంగా వెన్నెల్ని చూడాలంటే మార్కస్ బార్ట్లేగారి లైటింగ్‌లోనే చూడాలి తెల్సా," అంటుంటే ఆనాటి బ్లాకండ్ వైట్ సినిమాలన్నీ గుర్తుకొస్తున్న నాకు, 'చాలా నిజం ఇతను చెప్తుంది,' అనిపించింది.

“నేను రంగరాజుపురంలో చలంగారి రమణచిత్ర ఆఫీసు ఎదురుగుండా వుంటాను. తొందర్లోనే మళ్లీ కలుద్దాం,” అనేసి రోడ్ క్రాస్ చేసుకునెళ్లిపోతుంటే, ‘బతుకుదెరువు కోసం స్టిల్ కెమెరామేన్‌గా పనిచేస్తున్నాడు గానీ తొందర్లోనే చాలా పెద్ద మూవీ కెమెరామేన్ అయిపోతాడీ సత్యం,’ అనుకున్నాను.

‘నిజంగా అవుతాడా?’

‘ఇంత టేలెంటున్న మనిషి అవ్వకేమవుతాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవుతాడు. పెద్ద కెమెరామేన్ అయ్యి తీరుతాడు,’ నా మనసు నాకే చెప్తుంది గట్టిగా.

❇

ఏడిద నాగేశ్వర్రావుగారు తీస్తున్న *తాయారమ్మ–బంగారయ్య* సినిమాకి సత్యమే స్టిల్ కెమెరామేన్‌గా ఫిక్సయ్యేడు. నేను అసిస్టెంట్ డైరెక్టర్ని.

హైదరాబాద్ షెడ్యూల్లో ఇరవైరోజులపాటు షూటింగ్.

పెద్దవాళ్లంతానేమో ద్వారకా హోటలు, నాలాంటి అసిస్టెంట్ డైరెక్టర్లూ మేకప్పు కాస్ట్యూమ్ ప్రొడక్షన్ జనాలంతా భాగ్యనగర్ స్టూడియో లోపలున్న గదుల్లో వుండాలి.

సత్యం నాకు రూమ్మేటు.

రోజూ మందు తాగుతా సౌత్‌లో బాలచందర్ సినిమాల గురించీ, మలయాళం రామూ కరియత్, కన్నడ పుట్టణ్ణ కణగాళ్... ఇలా రకరకాల డైరెక్టర్ల గురించీ బాలూ మహేంద్ర నెల్లు సినిమా గురించీ మాటాడుతున్నాడు. ఎంత కాంప్లికేటెడ్ షాట్ గురించి చెప్పినా ‘ఓస్ అదా’ అంటా అదెలా తీసేరో చెప్పేస్తున్నాడు. అలా నాలుగు రోజులయ్యిదో లేదో నన్ను ‘మీరు’ అని సంబోధించడం నించి ‘నువ్వు’లోకొచ్చేసేడు.

ఎవరూ ఓ పట్టాన నచ్చని నాకు ఈ సత్యం నచ్చేసేడు. బాగా దగ్గరైపోయేడు.

❇



*హరి అనుమోలు, సత్యం*

మద్రాస్ ట్రస్ట్‌పురం థర్డ్ క్రాస్ స్ట్రీట్‌లో మొదటి ఇల్లు దేవదాస్‌గారిది. నన్ను తీసుకెళ్లి, "మేష్టారూ ఇతను వంశీ... అసిస్టెంట్ డైరెక్టరు," అంటా ఆయనకి పరిచయం చేసేడు సత్యం.

"మీది పసలపూడా? అరె సిరిసిరిమువ్వ మీ వూళ్లోనే తీసేం," అన్నారు దేవదాస్‌గారు.

"సెకండాఫ్‌లో మూగదైన జయప్రద చంద్ర మోహన్‌తోపాటు ఆ వూర్నించి వెళ్లిపోతుంది చూడు, అక్కడితో ఆ సిరిసిరి మువ్వ సినిమా అయిపోయింది. మిగతాదంతా ఎక్స్‌టెన్షనే," అన్నాడు సత్యం.

సత్యం భుజం మీద చెయ్యేసిన దేవదాస్‌గారు, "హండ్రెడ్ పర్సెంట్ కరెక్ట్‌గా చెప్పేవు సత్తీ," అన్నారు.

ఒక్కసారా సినిమాని గుర్తు చేసుకున్న నేను, 'చాలా కరక్టుగా చెప్పేడీ సత్యం,' అనుకున్నాను.

"మేష్టారూ వెల్లింగ్టన్ థియేటర్లో మధుమతి సినిమా ఇవ్వాళ ఒకే ఒక్క షో మట్టుకే వుంది. ఇతనూ నేనూ వెళ్తున్నాం. మీరుగానీ వస్తారా?" అన్నాడు సత్యం.

"ఏం చూస్తాంలే పాత సినిమా," అన్నారు దేవదాస్ గారు.

"సరే," అంటా నన్ను తీసుకు బయల్దేరేడు .

చూస్తుంటే ఆ బ్లాకండ్ వైట్లో ఎన్ని అందాలూ అనిపించి అదే సత్యంతో అన్నాను.

"దిలీప్ గుప్తా ఫోటోగ్రఫీ చాలా బావుంటది. అందులోకీ డైరెక్టరెవరనుకుంటున్నావ్, ది గ్రేట్ బిమల్‌రాయ్," అన్నాడా సత్యం.

ఇంటర్వెల్‌లో చూస్తే మా ముందు సీట్ల వరసంతా దేవదాసుగారూ, ఆయన స్టూడెంట్సు.

ఇదేంటి అన్నట్టు దేవదాసుగారికేసి చూసిన సత్యంతో, "దిలీప్‌కుమార్ పర్‌ఫార్మెన్స్ చూపిద్దామని తీసుకొచ్చేను మా స్టూడెంట్స్‌ని," అంటా నవ్వేసేడాయన

లైట్లారిపోయినియ్యి. నాన్ ఏసీ అయినా చల్లగా వుంది. సెకండాఫ్ ఇంకా మొదలవ్వడానికి ముందే నా చెవి దగ్గర నోరుపెట్టిన సత్యం, "క్లైమాక్స్‌లో గుండెలదిరిపోయేంత గొప్ప ట్విస్టుంటది చూడు," అన్నాడు.

సినిమా అయిపోయింది.

బయటికొచ్చేకా సిగరెట్టెలిగించిన సత్యం ఆ మౌంట్ రోడ్లో సైలెంట్‌గా నడుస్తుంటే, "క్లాసిక్" అన్నాను.

"అందుకే తీసుకొచ్చేను... క్లైమాక్సెలాగుంది?" అన్నాడు.

"కపాలం బద్దలయ్యింది," అన్నాను.

"ఇలాంటి క్లైమాక్స్ వుంటే ఏ సినిమా ఆడదూ... ఈ మధుమతి కథ ఎవరు రాసేరో తెల్సా?" అన్నాడు.

"ఎవరు?"

"ది గ్రేట్ రిత్విక్‌కుమార్ ఘటక్," అంటా సత్యం అంటుంటే ఫోటోగ్రఫీయే అనుకున్నాను, స్క్రిప్ట్ మీద కూడా ఎంత నాలెడ్జ్ ఈ సత్యానికి. తొందర్లోనే గొప్ప సినిమాటోగ్రాఫరు అవుతాడనుకున్నాను. గొప్ప డైరెక్టరవ్వడానికి కూడా ఛాన్సుంది అనుకుంటా అతన్తోపాటు నడుస్తున్నానా ఎర్రటి ఎండలో.

*

అతన్లో నేను చాలా చూసేను కాబట్టి, అతని దగ్గర చాలా నేర్చుకోవాలి కాబట్టి నేనతన్ని వదల్లేకపోతున్నాను. బావుంది మరి నాలో అతనేం చూసేడో నన్నూ అతను వదల్లేకపోతున్నాడు. ఆవేళ లేంబ్రెట్టా వేసుకొస్తే, "ఈ బండెవరిదీ?" అన్నాను.

"మనదే. బడ్జెట్ లేక సెకెండ్‌హేండ్‌ది కొన్నాను నీకోసం," అన్నాడు.

"నాకోసమా?" అన్నాను.

"ఔను, నీకోసమే. దీంట్లో నిన్నెక్కించుకుని చాలా సినిమాలకి తీసుకెళ్లాలి. డెవలప్ అవుతున్న టెక్నాలజీ గురించి నీతో డిస్కస్ చెయ్యాలి," అంటా అతను చెప్పుకుంటాపోతుంటే, 'నాకోసం లాంబ్రెట్టా కొన్నాడా,' అనుకుంటున్న నా కళ్లలో నీళ్లు తిరిగినియ్యి.

*

ఆవేళ రాత్రి ఇద్దరం హాలీవుడ్ హోటల్లో టీలు తాగుతా బయట రెండు కాళ్లు పోలియోతో వున్న తెలుగోడు భాషా పాన్‌షాపు దగ్గర నిలబడి చాలాసేపు మాటాడుకున్నాకా, 'మరెళ్తాను,' అనేసి బయల్దేరేను.

రెండడుగులేసేనో లేదో వెనకాలే వచ్చేసిన సత్యం, 'తోడొస్తానుండు,' అంటా ఆ ట్రస్ట్‌పురం థర్డ్ క్రాస్ స్ట్రీట్‌లో

అద్దెకుంటున్న మా పోర్షన్‌దాకా వచ్చేడు. అక్కడ మళ్లీ మొదలు మా హస్కు. అక్కడ చాలాసేపు మాటాడుకున్నాకా మరెళ్తాను అంటే, 'వుండు అక్కడదాకా వస్తాను,' అంటా రంగరాజపురందాకా వచ్చేసి అతని రూమ్ ముందు నిలబడి మళ్లీ మాటాడుకుంటుంటే ఈ రాత్రేళప్పుడేంటీళ్ల మాటలు అనుకుంటా ఆ ఇంటి ఓనరైన సోమయ్య (భారతీరాజాగారి బిగినింగ్ సినిమాలకి ఆర్ట్ డైరెక్టరీయన) బయటికొచ్చేడు.

"సరే నే వెళ్తాను," అంటా బయల్దేరుతుంటే, "చీకట్లో ఒక్కడివీ ఏమెళ్తావు? వుండు," అంటా నాతోపాటు తిరిగి మళ్లీ హాలీవుడ్ హోటల్‌దాకా వచ్చేడు.

అర్ధరాత్రయిపోతుంది. ఒకటీ అరా పల్చగా జనం. అంతలో ఆగిన ఫియట్ కారులోంచి దిగినా మనిషి సరా సరి లోపలికొచ్చి, "బిర్యానీ వుందా?" అన్నాడు నవ్వుతా.

'ఎవరా?' అని జూస్తే... రజనీకాంత్.

దాంతో ఎక్కడ్నుంచొచ్చేరో జనాలు. సందడే సందడి.

అదేం పట్టించుకోని మేమిద్దరం మాటాడుకుంటానే రంగరాజపురంలో అతని రూమ్‌దాకా తిరిగి మళ్లీ అతను ట్రస్ట్‌పురంలో వున్న మా ఇంటిదాకా.

ఇలా తెల్లారిపోయేకా హాలీవుడ్ హోటల్లో టీ తాగుతా విడిపోతున్నప్పుడు, "మీ ఇంటిపక్క పోర్షన్ ఖాళీగా వున్నట్టుంది. అది కొంచెం మాటాడిపెట్టు నాకు," అన్నాడు.

"రంగరాజపురంలో రూముందిగదా నీకు?" అన్నాను.

"మా ఆవిడొస్తుంది. అది ఖాళీచేసి వచ్చే నెల ఫ్యామిలీ పెడతాను మీ పక్క పోర్షన్‌లో. అప్పుడింక ఈ రాత్రంతా ఒకళ్ల కోసం ఒకళ్లు తిరిగిన యాతన తప్పు తుంది" అంటా వెళ్లిపోయేడు.

*

ఆ తర్వాత నెలలో ఫ్యామిలీ, ముందు గదిలో డార్క్ రూమ్ పెట్టేసిన సత్యం ఎప్పుడూ నన్నంటుకుపోయే ఉండేవాడు.

ఆ టైములోనే అప్పుడు తను పనిచేస్తున్న దేవదాసు గారి నాగమల్లి సినిమాలో పాటల కేసెట్ తీసుకొచ్చి వినిపించేడు. అన్ని పాటలూ బాగున్నాయి. నాగమల్లివో తీగమల్లివో... పాటైతే అద్భుతం.

అదే సత్యంతో అంటే, "తియ్యమని డాన్స్ మేస్టర్‌కి వదిలేస్తే మూమెంట్లతో చుడతాడు. ఇయ్యన్ని డైరెక్టర్ చాలా పొయెటిగ్గా తియ్యాల్సిన పాటలు," అంటా షాట్స్ చెపుతుంటే అదోలాగయిపోయిన నేను ఇతను అర్జంటుగా కెమెరామేన్ కమ్ డైరెక్టరయిపోతే బాగుండ్ను అని బలంగా అనిపించిందింకోసారి.

*

రాజమండ్రీ అవతల సీతానగరానికి ముందున్న రఘుదేవపురం (రైతాపురం)లో శంకరాభరణం షూటింగ్.

మా స్టే రాజమండ్రిలో. పెద్దోళ్లంతా అప్సరా హోటల్లో వుంటే మా బీ గ్రేడోళ్లంతా విజై టాకీస్ ముందున్న సుఖనివాస్ హోటల్లో.

ఎప్పట్లాగే మేమిద్దరం రూమ్మేట్సుం. స్టాండర్డ్ ట్వంటీ వేన్లో ఇద్దరివీ పక్కపక్క సీట్లు. ప్రొడక్షన్ కంట్రోలర్ మా పృధ్వీ (గరికపాటి పృధ్వీరాజ్)గారికి ముందే చెప్పేసి సీట్లు బుకింగు చేసేసుకున్నాం.

*

చితికిపోయిన శంకరశాస్త్రిగారు కూతురు శారద (కేరెక్టర్ పేరు)తో పాటుంటున్న ఆ పెంకుటింట్లో సీన్లు ఆ రఘుదేవపురంలో తీస్తున్నాం.

షెడ్యూల్లో మొదటిరోజు సీను శంకరశాస్త్రిగారి ఫ్రెండయిన లాయర్ శివయ్య (అల్లు రామలింగయ్య) వచ్చి పెళ్లి సంబంధం గురించి చెప్పే సీను.

షూటింగ్ జరుగుతుంటే చూడ్డానికొచ్చినా పల్చని జనంలో వున్న అమ్మాయి లంగా పరికిణీలో సుమారైన అందంతో వున్నా వయసులో వుండటం వల్ల బాగుందని పించింది.

సాయంత్రందాకా షూటింగ్ చూస్తానే వున్న అమ్మాయి రెండు మూడుసార్లు నన్ను చూస్తే నేనూ చూసేను.



సత్యం, భారతీరాజా



సత్యం, కమల్‌హాసన్

తర్వాతింకోరోజు పెళ్లిచూపుల సీను. రెండ్రోజుల తర్వాత శంకరం (తులసి) శాస్త్రిగారింటికొచ్చే సీను.

ఇలా సీన్లు జరుగుతా వుంటే శాస్త్రిగారు తులసిని గూబమీద కొట్టే ఇంటర్వెల్ సీను తీస్తున్నప్పుడు జనంలో నిలబడున్న ఆ అమ్మాయిని బాగా దగ్గర్నించి చూసేను. కుడికంటి పైన చిన్నప్పుడు ఎద్దు కొమ్ము పొడిచినట్టు పెద్ద గాటు ఉంది.

షూటింగయిపోయేకా మరి దిగడతానన్నట్టు చెయ్యి ఊపుతా వెళ్లిపోయింది.

రోజూ జరిగింది జరిగినట్టు సత్యానికి చెప్పే నేను, ఈ అమ్మాయి విషయం మట్టుకి సత్యానికి చెప్పకుండా దాచేస్తున్నాను. అలా దాచేస్తున్నందుకు అదోవిధంగా ఇదవుతున్నాను.

ఆవేళ షూటింగయిపోయేకా వేన్ ఎక్కేం. కదిలిందది.

వేన్ తొర్రేడు దాటుతున్నప్పుడు, 'సత్యానికి చెప్పేద్దాం ఈవేళ,' అనుకుంటుండగా ఆవేళ ఒక మిడ్ షాట్ స్కై వచ్చేలాగ డైరెక్టర్‌గారు లో యాంగిల్ పెట్టేస్తే బాలూ మహేంద్రగారు డైరెక్టర్‌ని హర్ట్ చెయ్యకుండా ఎలా మేనేజ్ చేసేరో చెప్తుంటే చాలా ఇంట్రస్టింగా వింటన్న నేను, 'ఇంకోరోజు చెపుదాంలే,' అనుకున్నాను.

పెరట్లో పని చేసుకుంటున్న రాజ్యలక్ష్మి దగ్గరకొచ్చిన తులసి ఫలానాచోటకొచ్చి చంద్రమోహన్ రమ్మన్నాడు అనే సీన్ షూట్ చేస్తున్నారు డైరెక్టర్‌గారు. ఆ రఘుదేవపురం వూళ్లో లాస్ట్ షూటింగ్ డే అది. మర్నాటి నించి రామ చంద్రపురంలో.

'ఈవేళ ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పేద్దాం సత్యానికి,' అని పొద్దుట్నుంచీ అనుకుంటున్నానుగానీ కుదరలేదు.

రాత్రి గ్లాసులో పోసిన రమ్‌లో ఆర్టోస్ ద్రాక్ష కూల్ డ్రింకు మిక్స్ చేసుకుంటున్న సత్యం ముందు కూర్చుని మొదలెట్టబోతుంటే, "నీకో విషయం చెప్పాలయ్యా వంశీ," అన్నాడు.

"ఏంటీ," అన్నాను.

ఒక చిన్నలీడిచ్చేక, "ఈ షెడ్యూలంతా ఒకమ్మాయి నిన్ను ఇష్టపడింది. ఆ పిల్లకి కుడికంటి పైన గాటుంది," అన్నాడు.

విన్న నాకు గోదాట్లో బాగా లోతున్న చోటెక్కడో తెల్సుకుని దూకెయ్యాలనిపించింది.

లేస్తుంటే, "ఏదో చెప్పాలనొచ్చేవు?" అన్నాడు.

"ఏం చెపుతాన్లే ఎదవ మొకమేసుకుని," అన్నాను.

"అదిగాదు. ఏదో చెపుదావనొచ్చేవు గదా చెప్పు," అన్నాడు.

"డైరెక్టరుగానూ సినిమాటోగ్రాఫర్‌గానూ మంచి ఫ్యూచరుందని ఈ ట్రిప్పులో గట్టిగా చెప్పాలనుకున్నా నులే," అంటా లేచెళ్లిపోయేను.

❇

నా ఫస్ట్ ఫిల్మ్ మంచుపల్లకీ షూటింగప్పుడు 180 డిగ్రీ రూలు పెద్దగా తెలీక లుక్స్ లెఫ్ట్ రైట్‌ల విషయంలో కన్‌ఫ్యూజవుతుంటే, అశోకా హోటల్లో నా రూమ్‌కొచ్చి మేష్టారు పాఠం చెప్తున్నట్టు చెప్పి నా కన్‌ఫ్యూజన్ మొత్తం ఎగరగొట్టి మర్నాడు షూట్‌కి ఫ్రెష్‌గా రెడీ చేసేవాడు నన్ను.

ప్రేమించు–పెళ్లాడు సినిమా అప్పుడు తనుండే పంచవటీ హోటల్నుంచి నేనుండే మహాలక్ష్మి హోటలుకి రాత్రుళ్లు రిక్షాలో వచ్చి, 'రేపట్నుంచి పాట షూటింగంట గదా? నీ పాటల్లో పరిగెట్టే షాట్స్ ఎక్కువగా కనిపిస్తన్నాయంట,' జనం కామెంటు.

'ఆ కొత్త హీరో క్లోజప్స్ తగ్గించి హీరోయిన్‌వి పెంచు... హీరోయిన్‌కి కావాలని పెట్టేవా పెద్ద బొట్టూ? బావుంది. కంటిన్యూ చెయ్యి,' లాంటివి చెప్పెళ్లిపోయే వాడు.

*

అలాంటి సత్యం, నన్ను ఇంతాఅంతా కానంత ఇదిగా యిష్టపడ్డ సత్యం కొన్ని సినిమాలు చేసేకా నాతో చిన్న డిఫరెన్సొచ్చి నా దగ్గర్నించెళ్లిపోయేడు.



ఇప్పటి స్టిల్స్ సత్యం

అతనెక్కడున్నా ఆనకో రేపో పెద్ద కెమెరామెన్ అయిపోతాడని ఆత్రంగా చూస్తన్నాను. అతని పేరు ఏ పేపర్లో పడద్దా అని ఎదురుచూస్తున్నాను.

సినిమా తర్వాత సిన్మా ఫ్లాపవ్వడంతో మద్రాసొది లేసి కొన్నాళ్లపాటు యానాం వెళ్లిపోయిన నాకు సత్యం గురించేం తెలీలేదు.

ఇండస్ట్రీ మొత్తం మద్రాసు నుంచి హైదరాబాదు షిఫ్టయిపోయిన కొన్నాళ్లకి నేనూ హైదరాబాదొచ్చి, ఔను... వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు తీస్తున్నప్పుడు దానికి కెమెరామెన్ అయిన సత్యం తమ్ముడు ప్రసాదుని వాళ్లన్నయ్య గురించి అడిగితే తలకి దెబ్బ తగిలిందంట. ఆపరేషన్ చేస్తే సక్సెస్ అవలేదంట, తాగే అలవాటు చాలా పెరిగిందంట అని చెప్పి, 'ఇప్పుడు ఫిల్మ్ ఇండస్ట్రీలో లేడు,' అని చెప్పేడు.

గొప్ప సినిమాటోగ్రాఫరో, గొప్ప డైరెక్టరో అవుతాడనుకున్న సత్యం ఫిల్మ్ ఇండస్ట్రీలో లేకపోవడమేంటీ?? నేను చాలా ఎదురుచూసేనా మనిషినించి??? ఇదేంటిది చిత్రంగా, విచిత్రంగా వుంది.

జవాబులు దొరకడంలేదు నా ప్రశ్నలకి.

*

ఇరవయ్యేళ్లు గడిచిపోయినియ్యి.

ఆమధ్య కల్సిన కెమేరామేన్ ఎమ్వీ రఘు, "వృద్ధాశ్రమంలో ఒక మనిషిని చూసేనయ్యా... ఎక్కడో చూసినట్టూ, బాగా ఎరిగున్నట్టూ అనిపించింది. తీరా జూస్తే అతను స్టిల్స్ సత్యం. పెద్ద షాకయిపోయిన నేను, ఏమాత్రం పోల్చుకోలేకపోయేను మనిషిని," అన్నాడు.

సత్యాన్ని వృద్ధాశ్రమంలో చూసేడా ఇతనూ??? చాలాసేపు బుర్ర పనిచెయ్యడం మానేసింది. ఇరవై ఏళ్లుగా సత్యం గురించి నాకేం తెలీదుగదా...

ఏవయ్యుంటది...? అసలేం జరిగుంటది? అసలంత తెలివైన సత్యం, అంత నాలెడ్జున్న సత్యం వృద్ధాశ్రమంలో చేరడమేంటీ???

ఈమధ్యెవరో కల్సి, "వృద్ధాశ్రమంలో వున్న సత్యం కాలికి దెబ్బ తగిలింది. షుగరుండటం వల్ల ఏమాత్రం తగ్గలేదు. చివరికి ఆ కాలు తీసెయ్యాల్సొచ్చింది," అని చెప్పారు.

# TEKLabs Inc

*Kindling the Thirst for Knowledge*

*Learn/Practice/Innovate/Master you skills in Advanced Embedded Systems*

## ARE YOU AN ELECTRICAL / ELECTRONICS / COMPUTER ENGINEERING STUDENT ?

### SHAPE UP YOUR SKILLS IN COMPETITIVE EMBEDDED DOMAIN



**Aerospace**



**Automative**



**Medical**




**Industraial Automation**

## WHAT WE OFFER

- Excellent Instructors with over 15 years industry experience
- Hands on job oriented training with real time projects
- 24x7 Lab Access for students to practice and learn
- Help with resume preparation
- Help with interview questions
- Interview support
- On-project support
- Marketing Team for a quick placement on a client project
- E-Verified employer
- Excellent referral bonus program
- Small class size so you get personal attention from the instructor
- Competitive Salary (Percentage Ratio)
- H1B Visa & GC sponsorship
- Free Accommodation is available in MI for Students and out-of-town applicants for the duration of the Training Program and until Placement on Client Project.

## For More Details

24155 Drake Rd Suite 200-B, Farmington Hills Michigan - 48335

**Phone:** (248) 246-1865 | **Email-Id:** info@teklabsinc.com

కథ

# ఎండ్ ఆఫ్ ది టన్నెల్

* పాణిని జన్నాభట్ల





పాణిని జన్నాభట్ల మొదటి కథ విద్యాదానం 2011లో కౌముది అంతర్జాల పత్రికలో ప్రచురించబడింది. దాదాపు 35 కథలు రాసారు. తనలో నన్ను కథా సంపుటి, ఒక నవల ప్రచురించారు. ఐటి మేనేజరుగా అమెరికాలోని బోస్టన్‌లో నివాసం.

*panini@gmail.com*



రెస్టారెంట్ ముందు ఆగింది నా ఉబర్ క్యాబ్. బైట లైట్లు మసకగా మెరుస్తున్నాయి. మొబైల్ కెమెరాలో చూస్తూ క్విక్‌గా జుట్టు సరిచేసి, లైట్‌గా లిప్‌స్టిక్ టచప్ చేసుకున్నాను. కిందకి దిగబోతూ టైం చూస్తే సిక్స్ ఫిఫ్టీన్ అయ్యింది. కరెక్ట్ టైంకే వచ్చాను, ఫిఫ్టీన్ మినిట్స్ లేట్‌గా. నన్ను 'డెస్పరేట్' అని అతను జడ్జ్ చేయలేకుండా!

నేను లోపలికి ఎంటరవ్వగానే కనపడ్డాడతను. ఒంటరిగా, ఓ మూల. చెయ్యూపుతూ 'హాయ్' చెప్పాడు. అతని పళ్లు తళుక్కున మెరిశాయి. ఐ హేటెడ్ ఇట్. ఎందుకంత కక్కుర్తి? అతన్నెందుకనడం, నేనేం చేస్తున్నాను? కొన్ని ఖాళీలెప్పటికీ నింపకూడదనుకున్నాను కదా? మరెందుకొప్పుకున్నాను దీనికి? కోపంగా ఉంది. నన్నేం పట్టించుకోకుండా ముందుకు తీసుకెళ్తూనే ఉంది నా ఒళ్లు అతనికి దగ్గరగా.

మొజరెల్లా చీజ్, గార్లిక్‌తో కలిసిన ఆలివ్ ఆయిల్ వాసనలు చుట్టూ. ఓ పెద్ద గ్రూపుతో గొడవ గొడవగా ఉందో మూల. దారిలో ఓ కార్పొరేట్ కపుల్ ప్రపంచాన్ని మర్చిపోయి ఆర్గ్యూ చేసుకుంటున్నారు. ఓ ఫ్యామిలీ టేబుల్లో చిన్న పాపని వాళ్లమ్మ కళ్లతో ఏదో బెదిరిస్తోంది. ఆలివ్ గార్డెన్, ప్రశాంత్ ఫేవరెట్.

టేబుల్ దగ్గరికొచ్చేశాను. నవ్వాడతను మళ్లీ. సన్నటి బాడీ, ఆల్మోస్ట్ డార్క్ బ్రౌన్ స్కిన్, కళ్ల కింద బ్లాక్ మార్క్స్, బాల్డ్ హెడ్! హైట్ కూడా నాకన్నా తక్కువే అనిపిస్తున్నాడు. రింగులు తిరిగిన జుట్టు, షార్ప్ నోస్, గోల్డెన్ స్కిన్, చిలిపి కళ్లు... ప్రశాంత్‌కీ ఇతనికీ అసలు... అలానే వెనక్కి తిరిగి పారిపోవాలనిపిస్తోంది. కూర్చున్నా ఎదురుగా లైట్ షేక్ హ్యాండిచ్చి. అతనే మొదలుపెట్టాడు.

"చలి తగ్గట్లేదు కదా, 'మే'లో ఉన్నాం. అసలు తెలుస్తోందా దానికి?"

"యా."

"ఏదో ఫోర్ సీజన్స్ ఉంటాయని ఎవడో చెప్తే పొరపాట్న బోస్టన్‌లో పడ్డానండీ. ఫిఫ్టీన్ ఇయర్స్ అయ్యింది. ఇరుక్కుపోయా!"

"హీ ఈజ్ నాట్ రాంగ్."

ఎందుకో తెలుగువాళ్లతో వెంటనే తెలుగు మాట్లాడ బుద్ధి కాదు.

"రాంగ్ కాక, మిగతా సీజన్లన్నీ కలిపి ఆర్నెల్లుంటే, చలికాలమొక్కటే ఆర్నెల్లుంటుందిక్కడ. టోటల్లీ గాట్ చీటెడ్."

ఏంటితను? చిన్నప్పుడు కలిసి తిరిగిన ఫ్రెండ్‌లా!

"ఏనీథింగ్ టు డ్రింక్ యూ గైస్..." అంది వెయిట్రెస్ దగ్గరికొస్తూ.

పెద్దగా ఆలోచించకుండా, "లెమనేడ్ ప్లీజ్," అన్నాన్నేను.

"మేక్ ఇట్ టూ," అన్నాడతడు వెంటనే.

చటుక్కున కళ్లల్లోకి చూశాను. చీప్ ఫ్లర్ట్!

"నేనూ లెమనేడ్ బ్యాచేనండీ, కాక్టెయిల్స్ మానేశా లాస్ట్ ఇయరే!" అన్నాడు తప్పు చేస్తున్నవాడిలా మొహం పెట్టి.

అసలితనితో నాకెందుకు? ఫార్మాలిటీ కోసం కలవడం తప్ప.

"వన్ అవర్లో వెళ్లాలండీ నేను, మా అబ్బాయి వచ్చి పికప్ చేస్కుంటానన్నాడు," అన్నాను ఫోన్ వైపు చూస్తూ.

"ష్యూర్, మీకు బోర్ కొట్టించన్లేండి," అన్నాడతను ప్రామిస్ చేస్తూ.

"కీర్తి మీకెలా పరిచయం? తను పాపం చాలాసార్లు చెప్పినట్టుంది మనిద్దరికీ కలవమని. పూర్ లేడీ!" మాట మార్చాడు.

"ఈజ్ ఎ గుడ్ ఫ్రెండ్. మీకు తెలుగు అసోసియేషన్లో పరిచయం అనుకుంటా?" అన్నా.

"యా, తను చాలా యాక్టివ్ మా గ్రూప్‌లో."

"అన్నిచోట్లా కాళ్లు పెడుతుంది. ఎక్కడి నుండి వస్తుందో అంత ఎనర్జీ దానికి!"

ఆ మూల గ్రూప్ జనాలు పెద్దగా నవ్వారెందుకో. నేను కళ్లు రోల్ చేశాను తల అడ్డంగా ఊపుతూ.

"వాళ్లేం తాగుతున్నారో కనుక్కోమనండి!" అన్నాడతను కన్నుకొడుతూ.

నువ్వాన్నేను. పక్కవాళ్లని తిట్టుకుంటే బావుంది.

వెయిటరొచ్చింది. మెనూ తీసుకుని ఇద్దరం సీరియస్‌గా చూస్తున్నాం.

"చికెన్ ఆల్ఫ్రెడో బావుంటుందిక్కడ. ట్రై చేశారా?" అన్నాడు.

"నేను వెజిటేరియన్‌ని," అన్నా, 'మనిద్దరికీ కుదరదు,' అని నొక్కినట్టు.

అతనో క్షణం చూసి, "అయ్యో, అలాంటి మిస్టేక్స్ అవుతూ ఉంటాయండీ. నెక్స్‌ట్ టైం కరెక్ట్ చేస్కోండి!" అన్నాడు క్షమించేస్తున్నట్టు చూస్తూ.

పెద్దగా నవ్వాను, అప్రయత్నంగా. వెంటనే అటూ ఇటూ చూశాను. ఎవరూ మా ఇద్దర్నీ చూడట్లేదని కన్ఫర్మ్ చేస్కోవడానికి.

ఏం చేస్తున్నాన్నేను? ఎవరో కొత్త వ్యక్తి,

రెండు మాటలు చెప్పగానే అన్నీ మర్చిపోయి... నాలుగేళ్లగా లేనిది ఇప్పుడెందుకివన్నీ? అసలు కీర్తినవాలి. ఎంత బలవంత పెట్టింది. నాకేదో కొత్త లైఫ్ కావాలట. ఛ, మళ్లీ దెబ్బ తినడానికా?! ఐ నీడ్ టు బి కేర్‌ఫుల్ విత్ దిస్ గై. బౌల్‌లో తెచ్చి పెట్టిన గార్లిక్ బ్రెడ్‌ని సైలెంట్‌గా తింటున్నాం. అతను హఠాత్తుగా అన్నాడు.

"శ్రావ్య లెఫ్ట్ ఆఫ్ లాస్ట్ ఇయర్ అండీ. స్టేజ్ ఫోర్ క్యాన్సర్. అంతా సడెన్‌గా జరిగింది. ఇరవై ఏళ్లైంది మా మ్యారేజ్ అయ్యి. నాకు, మా డాటర్ నీరాకీ చాలా టైం పట్టింది. ఆ షాక్‌లోంచి బైటపడటానికి."

"అయామ్ సారీ," అన్నా.

"పర్లేదు. నీరాకి వాళ్లమ్మంటే ప్రాణం. ఇద్దరికీ రోజూ గొడవే. కానీ..."

"యా... కిడ్స్ అంతే. తనకి చెప్పారా మనం ఇవాళ కలుస్తున్నట్టు?"

"చెప్పాను. నేను బాగా సెల్ఫిష్ అంది. 'అమ్మంటే ప్రేమ లేదు నీకు,' అని అరిచి వెళ్లిపోయింది కాలేజ్‌కి."

'ఉందా?' అన్నట్టు చూశాను.

"మాది లవ్ మ్యారేజ్ అండీ. ఇండియాలో జరిగింది. పేరెంట్స్ ఒప్పుకోలేదు. వెంటనే ఇక్కడికొచ్చేశాం. నీరాకి ఎక్కువ చెప్పలేదు మేము ఆ విషయాలన్నీ."

భార్యని తెగ ప్రేమించానని, సంవత్సరంలో ఇంకో పెళ్లికి రెడీ అవుతున్నాడంటే ! నా మొహం ప్రశ్నల్ని దాచలేదు.

"గతాన్ని తలుచుకుని బాధపడుతూ కూర్చోవడం సెల్ఫిష్ అనిపిస్తోందండీ నాకు," అన్నాడు.

"ఇరవై ఏళ్లు కలిసున్న భార్య మీకు గతమా?"

వెంటనే సమాధానం రాలేదు.

నేనడిగింది ప్రశ్న కాదు. ఏళ్లుగా రక్తంలోకి ఇంకి, ఒళ్లంతా పారుతున్న గతాల్ని ఎలా మర్చిపోవాలనుకుంటున్నాడో తెలుసుకోవాలన్న కుతూహలం.

"లేదు. శ్రావ్య మా అందరికీ అనుకున్న ఫ్యూచర్‌ని మర్చిపోకూడదనుకుంటున్నాను.

"అంత ఈజీగా ఒకసారి వాడేసిన మనసుల్ని రీయూజ్ చెయ్యడం?"

"కష్టమేనండీ. మనమే ఎలాగోలా..."

"మీకన్నీ మంచి మెమొరీసే కాబట్టి చెయ్యగలరేమో... నాకలా కాదు."

"అన్నీ కాదు. కొన్ని మీకూ ఉండే ఉంటాయి."

"ఉన్నా ఎప్పుడూ గుర్తుకు రావవి. నన్ను మోసం చేసిన మొహం గుర్తుకు రానివ్వదు."

"మీ ఫ్రెండ్స్ గ్రూప్ పెద్దదని చెప్పింది కీర్తి?"

"ఒకప్పుడు. ఇప్పుడు నాకన్నా, నా పక్కనున్న ఖాళీకే విలువెక్కువిస్తున్నారని తెలిసి నేనే తగ్గించాను."

"మన విషయం తెలిశాక మారిపోతుంది. ఇట్ విల్ బి ఫైన్," అన్నాడు నవ్వుతూ.

కలిసి గంట కాకుండానే, 'మన విషయం' అన్నందుకు నాకు నవ్వొచ్చింది. ఎందుకో బాధనీ, కోపాన్నీ, అసహనాన్నీ నవ్వుతో మాత్రమే ఎక్స్‌ప్రెస్ చెయ్యగలుగుతోంది నా ఒళ్లు. వెయిట్రెస్ తెచ్చి అన్నీ టేబుల్ మీద పెట్టి వెళ్లిపోయింది. అతను మాటలాపి పనిలో పడ్డాడు. సలాడ్ బౌల్ మా మధ్యలో పెట్టాడు. సీజనింగ్ వేసి, బాగా కలుపుతున్నాడు. అటూ ఇటూ చకచకా కదులుతున్నాయతని వేళ్లు. సైలెంట్‌గా సర్వ్ చేశాడు ఇద్దరి ప్లేట్లలో. పొడుగ్గా ఉన్నాయా వేళ్లు. ఓ వేలు పైకెత్తి, వెయిటర్ని పిలిచి ఏవో అడిగాడు. నా కళ్లు ఆ వేళ్లకి అతుక్కుపోయాయి. బ్రెడ్‌ని రెండు వేళ్లతో తుంచి డిప్‌లో ముంచబోయాడు. నేను ఆశ్చర్యంగా చూస్తుంటే, 'ఓల్డ్ హ్యాబిట్,' అని ఆ డిప్పింగ్ క్రీమ్‌ని కొంత తన ప్లేట్లోకి ఒంపు

కున్నాడు. ఆ బ్రెడ్ పట్టుకున్న వేళ్లు అతని నోట్లోకెళ్లి, బైటికొస్తున్నాయి. హఠాత్తుగా అవి నా మొహం మీద కొచ్చాయి, నా చర్మం మీద పాకుతున్నాయి, నా అవయవాల్ని తడుముతున్నాయి

అదిరిపడి పైకి లేచాను. ఆ కుదుపుకి టేబుల్ ఊగిపోయింది. అతను షాకయ్యి చూస్తున్నాడు.

వెయిట్రెస్, “ఆర్ యూ ఓకే,” అంది హడావిడిగా నావైపొస్తూ.

“రెస్ట్, రెస్ట్ రూం...’ అన్నాను తడబడి వెనక్కి తిరిగి ఎటో నడుస్తూ. తను సరి చేసింది ఎటెళ్లాలో చెబుతూ. ఒళ్లు వణుకుతోంది. అసహ్యంగా ఉంది లోపలంతా. రెస్ట్ రూంలో అద్దం ఎదురు నిలబడ్డాను.

‘ఏం చేస్తున్నావే నువ్వు?’ పంటి కింద తిట్టు కున్నాను.

‘కలుస్తానన్నావు. నువ్వే వచ్చావు. మరెందుకా టెక్కు?’

‘వాడికన్నా సంతోషంగా బతుకుతున్నావని నిరూపించాలి, కొడుక్కి హ్యాపీగా ఉన్న మామ్‌ని చూపించాలి అని ఏవేవో గొప్పలు చెప్పావ్ వచ్చేముందు! ఏమైందదంతా?’

‘నీకు భయం. ఫ్రెండ్సేమనుకుంటారో, చుట్టాలే మనుకుంటారో, వాడేమనుకుంటాడో...’

‘వాడు బానే బతుకుతున్నాడు. నువ్వు మాత్రం ’ప్రశాంత్ ఇలా ఉండేవాడు, అలా చూసేవాడు, ఇలా నవ్వేవాడు అనుకుంటూ, ప్రతిదీ వాడితో కంపేర్ చేస్తూ, వాడ్ని తిడుతూ, వాడ్నే ఆరాధిస్తూ... కుళ్లుకుని, కుళ్లుకుని...”

రెండు ధారలు చెంపల మీద.

‘నీకేం కావాలే? నీకైనా తెలుసా అసలు? నాలు గేళ్లు ఏడ్చావ్. ఎవరికోసం?’

‘చూడు, ప్రశాంత్ గాడో సెల్ఫిష్, షేమ్‌లెస్ ఫెలో! అన్నేళ్లు నిన్ను ఎమోషనల్‌గా, ఫిజికల్‌గా...



'నోరు మూసుకుని బైటున్నతనితో సరిగ్గా బిహేవ్ చెయ్!' తిట్టింది

అర్థమైనట్టే తలూపాను కానీ పక్కకి తిరిగిన మరుక్షణం అన్నీ మర్చిపోయాను. లేదు, నా వల్ల కాదు. ఫ్యూచర్‌లో ఇతను నా గురించో మాట తూలితే? తన భార్యతో నన్ను పోలిస్తే?

ఇతనితో నన్ను చూసి ఎపుడైనా ప్రశాంత్ వెకిలిగా నవ్వితే?

నో, ఐ కాంట్ డూ దిస్... బైటికొచ్చాను, హడావిడిగా బాత్రూం నుండి.

పిక్ చేసుకోమని మా వాడికి మెసేజ్ పెడదామంటే మొబైల్‌లో ఛార్జ్ లేదు. అసహనంగా అటూ ఇటూ చూస్తుంటే, మళ్లీ అతనే చెయ్యూపాడు పిలుస్తూ నేనేదో దారి తప్పిపోయినట్టు. తప్పక మెల్లగా వెళ్లి కూర్చున్నాను సీట్లో.

"ఆర్ యూ ఫైన్ నౌ?" అన్నాడు.

"యప్, సారీ ఫర్ ఆల్ దట్..."

"డోంట్ వర్రీ. ప్లీజ్," అన్నాడు నా ప్లేట్ వైపు చూపించి తినమని సైగ చేస్తూ.

తినబుద్ధి కాలేదు. గొంతు నిండుగా ఉంది.

"ప్రశాంత్, నా ఎక్స్ హస్బెండ్. నాలుగేళ్ల క్రితం ఓ రోజు హఠాత్తుగా డివోర్స్ అడిగాడు. ఆఫీసులో ఎవరో అమ్మాయిని చెప్పాడు. ఇండియనే. 'నేనేమన్నా మారాలా?' అని బ్రతిమిలాడాను. అలా ఏం లేదన్నాడు. పదేళ్ల కొడుకుని చూసన్నా ఆలోచించమన్నాను. తనొప్పుకోలేదు.

"ఆరునెలల్లో విడిపోయాడు, వెళ్లిపోయాడు మమ్మల్నొదిలి. మా అబ్బాయి నెల నెలా వెళ్లొస్తుంటాడు వాళ్ల దగ్గరికి. ఫస్ట్ వాడ్ని అడిగేదాన్ని 'ఎలా ఉన్నారు వాళ్లు,' అని. 'అందరూ బానే ఉన్నారు మామ్, డాడ్ ఈస్ లుకింగ్ హ్యాపీ,' అనేవాడు. బాధగా ఉండేది. ఆమె గురించి ఏమీ చెప్పడు. నేనామెనెప్పుడూ కలవలేదు. కొన్ని ఫొటోస్ చూశాను వాళ్లిద్దరివీ. బాధ పెరిగేది. వెతకడం మానేశాను తర్వాత. 'ఎలా ఉంటుంది తను? ఏం వేసుకుంటుంది? ఎలా మాట్లాడుతుందతనితో?' ఐ గో ఇన్టూ దీస్ ర్యాబిట్ హోల్స్. ఆఫీస్ వర్క్ ఈజ్ మై ఓన్లీ థెరపీ."

తేలిగ్గా ఉంది. ఏడ్చిన తర్వాతొచ్చే తేలికతనం. అలా ఉన్నప్పుడెవరైనా దగ్గరికి తీసుకుని కన్సోల్ చేస్తే బావుంటుందనిపిస్తుంది. చేసినా నచ్చదు నాకు ఒక్కోసారి. అదో విచిత్రమైన స్థితి. కనీసం కొన్ని పదాలు కావాలి నాకు ఎదుటివాళ్ల నోట్లో నుండి. కొన్నే... అవి కూడా ఇవ్వలేరు మనుషులు. అర్థం చేసుకోవడం కష్టం, జాలిపడటం ఈజీ

"అతనో ఇడియట్‌లా ఉన్నాడు. మీ తప్పేంలేదు ఇందులో," అన్నాడతను దీక్షగా విన్నాక.

మొదటిసారి సరిగ్గా చూశానతన్ని ఆ మాట విన్నాక. ఇదే మాటన్నారు చాలామంది నాతో ఇంతకు ముందు కూడా. కానీ ఇలా మొట్టమొదటి మాటగా కాదు. నా తప్పేం లేదని నా సంతోషం కోసమే అన్నాడని ఇద్దరికీ తెలుస్తోంది. మోసగించడం, మోసపోవడం లేదందులో.

"అతనెప్పుడైనా కలుస్తాడా మిమ్మల్ని? కాల్స్ అవీ..."

"సమ్ టైమ్స్ నేను బాగా డల్‌గా ఉండేదాన్ని మొదట్లో. వుయ్ క్యాన్ బీ ఫ్రెండ్స్ అనేవాడు."

"అంతా చేసేసి ఫ్రెండ్స్ ఏంటండీ!"

"హుమ్. తన గిల్టీ ఫీలింగ్ పోగొట్టుకోవడానికి నాటకాలవన్నీ. నా గ్రీన్ కార్డ్ కూడా ఆగిపోయింది మా డివోర్స్ వల్ల."

"వావ్! ఇన్నేళ్లు సింగిల్ మామా... మీ వర్క్, మీ వాడి స్కూల్ అన్నీ ఎలా మ్యానేజ్ చేస్తున్నారు?" అడిగాడు మొహంలోకి చూస్తూ.

"అలవాటైపోయింది."

"అదే, ఎందుకు చేస్కున్నారని?"

"ఏమో, మీ అంత ప్రాక్టికల్ కాదనుకుంటా నేను," అన్నా నవ్వుతూ.

"ఓ యా, ప్రాక్టికల్! మా ఫ్రెండ్స్ కూడా అదే అన్నారండీ. 'యూ టుక్ ప్రాక్టికల్ డెసిషన్,' అని. 'ఎస్, నీకో తోడు కావాలి బ్రదర్,' అన్నాడొకడు, 'యు ఆర్ సో యంగ్,' అన్నారో అంకుల్. 'యూ విల్ హ్యావ్ నీడ్స్ రైట్?' అన్నాడింకోడు. కానీ అవేవీ కారణాలు కాదనిపిస్తోంది నాకు."

"మరి!"

"నన్ను నేను మర్చిపోవడానికి. నా దగ్గర రిమోట్ లాక్కోవడానికి, నాతో గొడవ పడటానికి, నన్ను ముందుకి తోయడానికొకరు కావాలి," అన్నాడు.

"మీరు పొయెట్రీ రాస్తారా?" అన్నాను. కళ్లల్లో నవ్వు పెట్టుకుని.

"వామ్మో! లైఫ్‌లో నాకు జరిగిన అతి భయంకరమైన అవమానం అండీ ఇది," అన్నాడు, నైఫ్‌తోతో మెడ కోసుకుంటున్నట్టు యాక్ట్ చేస్తూ.

పెదాలు బిగపట్టి నవ్వాను.

"అయితే చెప్పండి, నేను ప్రాక్టికలా? 'నీకూ అవసరాలుంటాయ్ కదా బాస్,' అననోడు ప్రాక్టికలా?" అన్నాడు కళ్లెగరేస్తూ.

"మీరెప్పుడూ ఇలాగే ఉంటారా?"

''అంటే! మనిషిలానా? అవునండీ, పొద్దున మనిషిలా, రాత్రి తోడేల్లాగా మారిపోయే అద్భుత శక్తులింకా రాలేదు నాకు," అన్నాడు, గోళ్లతో రక్కుతున్నట్టు నటిస్తూ,

నవ్వుతో నాకు పొలమారింది.

హడావిడిగా వంగి నీళ్లందించాడు.

"మీరు కాదు, నన్ను నేను మర్చిపోయేలా ఉన్నాను," గొణిగాను.

"ఏంటండీ?" అన్నాడు క్యూరియస్‌గా మొహం పెట్టి.

నా మొహం! తలూపాను అడ్డంగా. తర్వాత అతడి ప్రవాహంలో కొట్టుకుపోయాను. టైం మమ్మల్ని పట్టించుకోలేదు. మెల్లగా అతడిని చూస్తూ నా కళ్లెందుకో నవ్వుతున్నాయిప్పుడు. మెరుస్తున్నాయేమో, పదేపదే అతడి చూపుల్ని వాటి వైపే తిప్పుకుంటున్నాయి. అతను సూటిగా చూస్తే మాత్రం ఆయోమయంగా అటూఇటూ చూస్తున్నాయి. అసలు రెండోసారి ప్రేమ ఉంటుందా?! వెయిట్రెస్ వచ్చి చెక్ ఇచ్చి, టేబుల్ క్లీన్ చేస్తోంది. మా



మాటలకి బ్రేక్ పడింది. ఆ కబుర్ల మబ్బుల్లోనే ఇంకొంత సేపు ఉండిపోతే బాగుండనిపిస్తోంది నాకు. కిందికి దిగితే స్పష్టత పెరుగుతుంది. గాయాలని దగ్గరగా, పెద్దవిగా చూపిస్తుందది. అవెక్కడెక్కడున్నాయో నన్ను లాక్కెళ్లి పడేస్తుందది. అవెంత పచ్చిగా, అసహ్యంగా ఉండేవో ఇంకోసారి గుర్తుకు తెస్తుంది. స్పష్టత నా శత్రువు! 'సెల్ఫీ తీసుకుందామా, మీవైపు బ్యాగ్రౌండ్ బావుంది,' అన్నాడతను.

నేను సీట్లో ఇబ్బందిగా కదిలాను.

"జస్ట్ సెల్ఫీ అండీ..."

"నాక్కొంచెం టైం కావాలి!" అన్నాన్నేను.

"దేనికి?"

అతడిని ఒప్పుకోకపోవడానికి బలమైన కారణాలేవీ కనపడట్లేదు నాకు. ఏవీ కనపడకూడదనే ఆశ కూడా బలంగా మొదలవుతోంది లోపల.

"బాగా ఆలోచించి డెసిషన్ తీసుకుందామని..."

"భలేవారే, ఇలాంటివి అస్సలు ఆలోచించకూడదండీ. నో థింకింగ్. మనం మనుషులం. రెండోసారి తప్పు జరగదన్న గ్యారంటీ ఇవ్వలేం. ఇట్ డస్ నాట్ వర్క్ లైక్ దట్!" అన్నాడు చెయ్యి అడ్డంగా ఊపుతూ.

కరెక్టే! కానీ కరెక్ట్ అయినంత మాత్రాన మనసొప్పుకోవాలని లేదుకదా?

తల అడ్డంగా ఊపుతూ పైకి లేచాను.

*

రెస్టారెంట్ బైట ఫోన్ చెంప దగ్గర పెట్టుకుని మాట్లాడుతున్నాను. "ఏంటీ, వన్ అవర్ పడుతుందా?"

"కమాన్ ఇట్స్ ఆల్రెడీ లేట్ రా?"

ఫోన్ కిందకి దించాను కోపంగా గాల్లో చేతులాడిస్తూ.

"నేను డ్రాప్ చెయ్యొచ్చా? మళ్లీ మీ వాడెందుకు రావడం," అన్నాడతను వెనగ్గా వచ్చి.

నేను సందేహిస్తుంటే, "జస్ట్ డ్రైవర్‌గానేనండీ..." అన్నాడు కారు వైపు చూపిస్తూ.

"మర్చిపోయా అడగటం, మీకు కుకింగ్ వచ్చా?" అన్నాడు సైలెంట్‌గా వెళ్తున్న కార్లో. "అంటే, మా అమ్మ ఈసారొచ్చే కోడలైనా మంచిగా వండాలని మొక్కుకుందట, అందుకనీ," నవ్వాడు.

ఇతనో మ్యాగ్నెట్. ప్రశాంత్‌లా కాదు. వెరీ డిఫరెంట్, వెరీ గ్రౌండెడ్.

"మీ ఇంట్లో చూడలేదా సంబంధాలు మళ్లీ మీకు?" అడిగాడు.

"లాస్ట్ ఇయర్ ఇండియా వెళ్లినప్పుడు మా నాన్న పట్టుబట్టారు కానీ తప్పించుకున్నా"

"ఎందుకు?" అన్నాడు మొహం అదోలా పెట్టి.

"ఏమో, అక్కడివాళ్లకి నేను అర్థమవ్వనేమోనని డౌటొచ్చి..."

"అదేంకాదు. నాకు రాసి పెట్టుంది," అన్నాడు నుదుటి మీద గీత గీసుకుంటూ.

"మీరసలు..." తన భుజంమీద కొట్టాను. ఇంకో చెయ్యి నోటికడ్డం పెట్టుకుంటూ.

ఇంటి దగ్గర ఆగింది కారు.

నా వైపు తిరిగి, "సరే అండీ, మీ ఈ.టీ.ఎ ఏంటో చెప్పండి కనీసం? వెయిట్ చేస్తా," అన్నాడు.

"ఈ.టీ.ఏ. అంటే?"

"ఎస్టిమేటెడ్ టైం ఆఫ్ యాక్సెప్టెన్స్!"

"యాక్సెప్ట్ చేస్తానని కన్ఫర్మ్ చేసేస్కున్నారా అయితే."

"ఏం, నాకేం తక్కువ? బట్టతలా, ఓ పెద్ద కూతురూ, కార్ గరాజ్ ఉన్న ఇల్లూ, రెండు టెస్లాలూ, భర్తగా ఇరవై ఏళ్ల అనుభవం..." ఆగి, "వద్దులేండి, ఆ లాస్ట్ ఐటమ్ బాలేదు, క్యాన్సిల్ దట్!" అన్నాడు వేళ్లు కత్తెరలా ఆడిస్తూ.

కార్ దిగాను.

వెనక్కి తిరిగి వంగి లోపలికి చూస్తూ, "రెస్టారెంట్ బైట నేను మీ కార్ ఎప్పుడెక్కాను?" అన్నాను.

"ఈ జీపీఎస్ అరగంట పట్టిందని చెబ్తోంది. కాబట్టి, షుమారు తొమ్మిదిన్నరకి ఎక్కుంటారు," అన్నాడు కన్ఫ్యూజ్ అయిన మొహం పెట్టి.

"అదే నా ఈ.టీ.ఎ!" అన్న వెనక్కి తిరిగి ఇంటివైపు నడుస్తూ.

వెనక కార్ హడావిడిగా డోర్ తీసిన చప్పుడైంది.

"ఎప్పుడు... ఎప్పుడండీ?" అరుపు.

"అప్పుడే!" అన్నా నా మొబైల్ వైపు చూసి నవ్వుకుంటూ..

జ్ఞాపకాలు

❖ ఎ. జగన్నాథశర్మ

# ప్రూఫ్ రీడింగ్

ఏభైమూడేళ్లనాటి ముచ్చట.

ఆ రోజుల్లో రాసిన అక్షరాలను ప్రింట్‌లో చూసుకోవడం అంటే బలే థ్రిల్‌గా ఉండేది. కాలేజీ మ్యాగజైన్‌లో నా పేరు కనిపిస్తే చాలనుకునేవాణ్ణి. ఇంటర్ ఫస్టియర్‌లో ప్రముఖుల ప్రవచనాల పేరిట ఓ పదిమంది ప్రముఖుల కొటేషన్స్ సేకరించి, వాటి క్రింద సేకరణంటూ నా పేరు పెట్టుకున్నాను. అందుకు మా పేర్రాజు బావ ససేమిరా ఒప్పుకోలేదు.

నువ్వు పెద్ద రైటర్‌వి బావా! నీ పేరు ఇలా చూడడం నాకిష్టంలేదు. వీటికి నీ పేరు వద్దు. తీసేయ్ అన్నాడు. అది కాదు బావా అని గొణిగాను. పేర్రాజు వినలేదు. నా పేరు తీసేశాడు. అలా ఆ ఏడాది మ్యాగజైన్‌లో నా పేరు కనిపించకుండాపోయింది.

రెండో ఏడాదికి నేనూ, పేర్రాజూ ఇద్దరం మ్యాగజైన్ ఎడిటర్లయ్యాం. అంతా మా ఇష్టం అయింది. ఆ మ్యాగజైన్ కోసం నాచేత చాలా ఆర్టికల్స్ రాయించాడు పేర్రాజు. ఆర్టికల్స్ రాయించడమేకాదు, ప్రింటింగ్ వ్యవహారం కూడా నాకే అప్పజెప్పాడు.

అగ్రహారంలో వెంకట్రామా ఆర్ట్ ప్రింటర్స్ చాలా పెద్ద ప్రెస్. అక్కడ మ్యాగజైన్ ప్రింటవుతోంది. ప్రూఫ్‌లు చూసేందుకు వెళ్లానక్కడకి. లెటర్ ప్రెస్ అది! ఈ మూల నుంచి ఆ మూల వరకూ ఉంది. రెండు వీధుల్ని కలుపుతూ ఉంది. పదిహేనుమంది వరకూ పనిచేస్తున్నారక్కడ. కొందరు కంపోజ్ చేస్తుంటే... ఇంకొందరు ప్రింటింగ్ మిషన్ దగ్గర హడావుడి చేస్తున్నారు.

కంపోజిటర్ చేతివిన్యాసాలూ, ప్రింటింగ్ మిషన్‌ని కాలితో తొక్కుతున్న అక్కడి కార్మికుని వైనం చూడముచ్చటనిపించాయి. గన్ పౌడర్ కన్నా గొప్పది ఈ ప్రింటింగ్ మిషన్ ఆవిష్కరణ అనుకున్నాను.

ప్రూఫ్‌లు చూసేందుకు తడితడిగా ఉన్న కొన్ని పేజీలిచ్చి వెళ్లాడు కుర్రాడు. పేజీల్లో తప్పులు చాలా ఉన్నాయి. వాటిని సదరు వ్యక్తికి ఎలా తెలియజేయాలన్నది తెలియడంలేదు. పెన్ను తెరచి వెర్రిముఖం వేశాను. అప్పుడు నవ్వుతూ వచ్చింది చరిత. ఆమెను చూసి ఆశ్చర్యపోయాను.

"నువ్వేంటిక్కడ?" అడిగాను.

"ఇది మా ప్రెస్సే," అన్నది చరిత. ప్రూఫ్‌లు ఎలా చూడాలో నేర్పింది.

చరితా, నేనూ ఇద్దరం ఒకే కాలేజీలో చదువుతున్నాం.

రెండురోజుల్లో ప్రూఫ్ రీడింగ్ బాగా వంటబట్టింది. పేజీలో ఎలాంటి తప్పున్నా ఇట్టే పట్టుకునేవాణ్ణి. ఆనందంగా ఉండేది.

ఒకరోజు భారీవర్షం. అయినా ప్రెస్‌కి చేరుకున్నాను. కార్మికులు పెద్దగా లేరు. ఇద్దరు ముగ్గురు ఉన్నారంతే! వారు కూడా ఆ మూలా ఈ మూలా తచ్చాడుతున్నారు.

"వచ్చావా? రావనుకున్నాను," అంది చరిత. చూడాల్సిన పేజీలను చేతిలో పెట్టింది.

"అన్నట్టు వేడివేడి పకోడి తింటావా? మిరపకాయ బజ్జీ తింటావా?" అడిగింది.

"నువ్వేది తింటావు?" అడిగాను.

"మిరపకాయబజ్జీ," అంది.

అయితే నాకూ అదే కావాలన్నాను. ఆ మాటకి సన్నగా నవ్వింది చరిత. సరేనంది. ప్రూఫ్‌లు చూస్తూ ఉంటే మిరపకాయబజ్జీలు వచ్చాయి. వాటి తర్వాత వేడి వేడి టీ వచ్చింది. ఆ తర్వాత సిగరెట్ ప్యాకెట్, అగ్గిపెట్టె వచ్చింది. అందుకుని ఆశ్చర్యపోయాను.

"నువ్వు సిగరెట్లు తాగుతావని నాకు తెలుసు. వర్షం, వేడివేడి మిర్చీబజ్జీ, దాని మీద టీ... తర్వాత మీకేం కావాలి? సిగరెట్టే! మా నాన్న ఈ కాంబినేషన్‌కి ఎంత మురిసిపోతాడో," అంది చరిత.

"థాంక్యూ," అన్నాను. సిగరెట్టు ముట్టించి పనిలో పడ్డాను.

కాస్సేపటికి కరెంట్ పోయింది. చీకటి అలుముకున్నదంతా. టార్చ్ లైట్ కోసం గొడవపడుతున్నారు కార్మికులు. ఎక్కడ దాచిందీ తెలియట్లేదు. దానికోసం వెదుకుతున్నారు.

నా దగ్గర అగ్గిపెట్టె ఉంది. అది తీసి వెలిగించే ప్రయత్నం చేయబోయాను. వారిస్తున్నట్టుగా నా చేయిని పట్టుకున్నారెవరో. తడిమి చూశాను. గాజుల చేయి. 'చరిత' అనబోయాను. నోటి నుంచి మాటరానీయలేదు.




నా పెదవులను అందుకుంది చరిత. గాఢంగా ముద్దు పెట్టుకుంది.

పది... ఇరవై... ముప్పయి సెకెన్లు గడిచాయి.

తప్పుకుంది చరిత. చేతిలో టార్చిలైట్ వేసింది. గొడవపడుతున్న కార్మికులతో అన్నదిలా.

"ఇదిగో! ఇక్కడ ఉంది టార్చ్."

జ్వరం వచ్చినట్టుగా ఉంది నాకు. అంతా అయోమయంగా ఉంది. ఎముకల్లో సెగలు రేగసాగాయి. ఏ శీతకాలంలోనో ఏ నదీగర్భంలోనో పోగొట్టుకున్న ఆత్మ, తిరిగొచ్చి, వెచ్చవెచ్చగా నన్ను చేరినట్టుగా ఉంది. నాలో అచేతనంగా ఉన్న అణువణువూ ప్రాణాలను సంతరించుకున్నట్టనిపించింది.

పెదవులను తుడుచుకుంటూ నవ్వుతూ చరితను చూశాను. తనూ నవ్వుతూ నన్ను చూసింది.

మర్నాడు ప్రూఫ్‌లు చూడాల్సిన పేజీలు సహా ఓ కవితను అందించింది చరిత.

*తొలిముద్దు కాదది.*
*ఎందుకంటే... మనిద్దరం*
*ఒకరికొకరం ఏనాటినుంచో తెలుసు!*
*మనకు తెలియదు,*
*మన ఆత్మలు ఒకదాన్నొకటి*
*ముద్దుడిన తరుణాలెన్నో!*
*అలాగే అది చివరిముద్దూకాదు.*
*ఎందుకంటే... ఇద్దరం ఇప్పుడే*
*ప్రేమ ప్రయాణం మొదలుపెట్టాం.*
*అది ముద్దు, అంతే!*
*తపించిన శరీరాలను*
*చల్లార్చిన క్షణం.*

"ఇది మన మ్యాగజైన్‌కా?" అడిగాను.

"కాదు, నీ మనసుకి," అంది చరిత. వెళ్లిపోయింది అక్కణ్నుంచి.

పదిరోజుల్లో ప్రూఫ్ రీడింగ్ పూర్తయింది. అందులో రెండు మూడు రోజులు మినహాయిస్తే... మిగిలిన రోజులు జీవితంలో మరచిపోలేనివి. ప్రేమంటే ఏమిటో తెలిసింది ఆ రోజుల్లోనే!

గొప్పవారినే అమ్మాయిలు ప్రేమిస్తారనుకోవడం పొరపాటు. తక్కువవారిని కూడా వారు ప్రేమిస్తారు. తక్కువవారిని ఇంకా ఎక్కువగా ప్రేమిస్తారనిపించింది.

"మనిద్దరం పెళ్లి చేసుకుందాం," అన్నాను చరితతో. నవ్వింది.

"ప్రేమంటే... పెళ్లి చేసుకోవడం కాదు," అంది.

"ప్రేమంటే... ఎదుటి వ్యక్తి ఆనందంగా సంతోషంగా ఉండాలని కోరుకోవడం. నువ్వెప్పుడూ హాయిగా ఉండాలి. ఉండాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాను," అంది.

కాలేజీ మ్యాగజైన్ ప్రింటయింది. తప్పు ఒక్కటి కూడా లేదంటూ మెచ్చుకున్నారంతా. పేర్రాజు కింగ్ సైజ్ సిగరెట్ ఇచ్చి, నన్ను అభినందించాడు. ఇంటర్ పూర్తి అయింది. డిగ్రీ కూడా అయిపోయింది. ఉద్యోగాన్వేషణలో హైదరాబాద్‌కి చేరుకున్నాను. నేను చదివిన ఎకనామిక్స్, పోలిటిక్స్, సోషియాలజీ పిడికెడు అన్నం పెట్టలేకపోయాయి. చరిత నేర్పిన ప్రూఫ్ రీడింగే ఇంత అన్నం పెట్టింది. ఒక ప్రముఖ దినపత్రికలో ప్రూఫ్ రీడర్నయ్యాను.

మూడేళ్లకి సబ్ ఎడిటర్నయ్యాను. పెళ్లికి సిద్ధమయ్యాను. అగ్రహారానికి వచ్చాను. సింపుల్‌గా శుభలేఖ రాసి, ప్రింటింగ్ కోసం వెంకట్రామా ప్రెస్‌కి వెళ్లాను. ప్రెస్ ఓనర్, చరితా వాళ్ల నాన్నగారు శుభలేఖ చూసి బావుంది అన్నారు.

"ఎన్ని వందలు కావాలి?" అడిగారు.

"ఓ రెండువందలు చాలు," అన్నాను.

"కాసేపు కూర్చోండి, ప్రూఫ్ చూసి వెళ్లురుగాని," అన్నారు.

కాసేపటికి ప్రూఫ్ పట్టుకుని వచ్చింది చరిత. ఆమెను చూసి ఇబ్బందిపడ్డాను.

"బాగున్నావా?" అడిగింది. బాగున్నాను అన్నట్టుగా తలూపాను.

"శుభవాం అని పెళ్లి చేసుకుంటూ, చావు కబురు లాగా, పెళ్లి కబురేంటి? ఏంటీ హెడ్డింగ్? బాగాలేదు. ఎంచక్కా పెళ్లిపిలుపనో, శుభలేఖనో పెట్టుకో," అంది చరిత.

సరేనన్నాను. పెళ్లిపిలుపు అని సరిచేశాను.

"పెళ్లయిందా?" అడిగాను చరితను.

"అయింది. ఇద్దరు పిల్లలు. మా వారు అదిగో!" అన్నది. చూపించింది. ప్రింటింగ్ మిషన్ దగ్గర ఓ వ్యక్తి నానా తంటాలు పడుతూ కనిపించాడు.

"ఏ గవర్నమెంట్ ఎంప్లాయినో చేసుకోవాల్సింది," అన్నాను.

"చేసుకుంటే... మా నాన్న ప్రెస్ అమ్ముకోవాల్సి వచ్చేది. అదిసరేగాని, నీ కాబోయే భార్య ఏం చేస్తోంది?" అడిగింది.

"నాలాగే తనూ ఎడిటోరియల్ గ్రూప్‌లోనే పని చేస్తోంది," అన్నాను.

కంగ్రాట్స్ చెప్పింది చరిత.

సెకెండ్ ప్రూఫ్ తెచ్చి, ఇచ్చింది. ఒక్క తప్పులేదు. ఓకే చేశాను.

"శుభలేఖలు ఎల్లుండి వచ్చి తీసుకెళ్లండి," అన్నారు చరితవాళ్ల నాన్నగారు. సరేనన్నాను. ప్రెస్ నుంచి బయల్దేరాను. రోడ్డుమీదికి వచ్చానో లేదో... చరితా వాళ్లాయన కేకేస్తూ, పరిగెత్తుకుంటూ నా దగ్గరకు వచ్చాడు.

"ఇదిగో! ఈ నూటపదహార్లు మీకు పెళ్లికట్నంగా చరిత ఇవ్వమన్నది," అన్నాడు. డబ్బులిచ్చాడు.

"థాంక్యూ," అన్నాను.

"వీలయితే నాకూ, మా చరితకూ మీ ప్రెస్‌లో మంచి ఉద్యోగాలు చూడండి సార్! మేమూ హైదరాబాద్ వచ్చేస్తాం," అన్నాడాయన.

అ... అలాగే అన్నాను. చరిత హైదరాబాద్ రావడం నాకెందుకో ఇష్టంలేదు. అందుకే నీళ్లు నమిలాను.

"మీలాంటివాళ్లే సాయం చెయ్యాలి," అన్నాడు. వెళ్లిపోయాడాయన.

నువ్వు రాసినదాన్ని నువ్వు ఎడిట్ చేసినా, ప్రూఫ్ రీడింగ్ చేసినా, నీకై నువ్వు విమర్శకుడిపై విమర్శించుకున్నా, ఇంకా అందులో ఎక్కడో ఏదో తప్పు ఉంటూనే ఉంటుంది. ఆ తప్పుని భగవంతుడు తప్ప, ఎవరూ సరిదిద్దలేరు.



జంపతి & శ్రీ అట్లూరి

# రూటే సెపరేటు



*వెండితెరపై వాళ్లు కనిపిస్తే ఈలలు-గోలలే. కోట్ల రూపాయల వసూళ్లు రాబట్టే సత్తా ఉన్న నటులు వాళ్లు. అభిమానుల్ని ఉర్రూతలూగించాలన్నా, వెండితెరపై తమ నటనతో అలరించాలన్నా వాళ్లు ముందుంటారు. అలాంటి నటులిప్పుడు ప్రత్యేక పాత్రలకు సై అంటున్నారు. కొంతమంది ఇప్పటికే రూటు మార్చగా, మరికొంతమంది ఈ దారిలోకి వచ్చేందుకు వేగంగా అడుగులు వేస్తున్నారు.*

ఉదాహరణకు మంచు మనోజ్‌నే తీసుకుంటే, కెరీర్‌లో భారీ గ్యాప్ తీసుకున్న ఈ నటుడు కావాలంటే హీరోగా సినిమాలు చేయొచ్చు, తన మార్కెట్‌ను పెంచుకోవచ్చు. అతడితో సినిమాలు చేయడానికి నిర్మాతలు కూడా సిద్ధంగా ఉన్నారు. కానీ మంచువారబ్బాయి మాత్రం తననుతాను కొత్తగా ఆవిష్కరించుకోవాలని నిర్ణయించు కున్నాడు. అందుకే భైరవం లో కీలకపాత్ర పోషించాడు. ప్రారంభంలో స్నేహానికి ప్రాణమిచ్చే వ్యక్తిగా కనిపించిన మంచు మనోజ్ పాత్ర, అదే ప్రాణ స్నేహితుడ్ని హత్య చేసేంత క్రూరంగా మారుతుంది. ఇలాంటి పాత్రను పోషించాలంటే ఎంతో గుండెధైర్యం కావాలి. అలాంటి ధైర్యాన్ని భైరవంతో చూపించాడు. సినిమాలో అతడి డైలాగ్ డెలివరీకి, లుక్స్‌కు మంచి మార్కులు పడ్డాయి.

ఇక ప్రస్తుతం సినిమా హాళ్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న మిరాయి సినిమాలో కూడా మంచు మనోజ్ విలన్‌గా నటించాడు. ఈ సినిమా కూడా అతడి కెరీర్‌కు మంచి ఊపు తీసుకొచ్చింది. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని పాత్రలు పోషించడానికి మంచు మనోజ్‌కు మిరాయి ఆక్సిజన్‌గా నిలిచింది. ఇంకా చెప్పా లంటే, మిరాయి విజయాన్ని తేజ సజ్జా కంటే, అందులో విలన్‌గా నటించిన మంచు మనోజే ఎక్కువగా ఆస్వాది స్తున్నాడు.

ఇలా రూటు మార్చిన నటుల్లో నారా రోహిత్ కూడా ఉన్నాడు. భైరవం సినిమాలో కీలకపాత్ర పోషించాడు నారా రోహిత్. మంచు మనోజ్ చేతిలో హత్యకు గురైన పాత్రలో నారా రోహిత్ నటన విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంది. రాబోయే రోజుల్లో మంచి పాత్రలు దొరికితే, క్యారెక్టర్ రోల్స్ కూడా చేయడానికి సిద్ధమని నారా రోహిత్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఇక ఈ కేటగిరీలో ప్రముఖంగా చెప్పుకోవాల్సిన వ్యక్తి నాగార్జున. టాలీవుడ్ మన్మథుడు విలన్‌గా మారాడు. అదే కూలీ సినిమా. రజనీకాంత్ హీరోగా నటించిన ఈ సినిమా నాగార్జున కెరీర్‌ను మలుపు తిప్పింది. ఇకపై నాగ్‌ను ఇలాంటి పాత్రల్లో కూడా చూడొచ్చని నిరూపించింది కూలీ. సినిమాలో సైమన్ పాత్రలో నాగార్జున పలికించిన హావభావాలు, అతడు విలనీ కూడా చేయగలడని నిరూపించింది.

నిజానికి కూలీ కంటే ముందే నాగార్జున రూటు మార్చారు. కుబేర సినిమాలో అత్యంత కీలకమైన పాత్ర పోషించారు నాగ్. హీరో ధనుష్ పాత్రకు ఏమాత్రం తీసిపోని విధంగా ఇది తెరకెక్కింది. పైగా శేఖర్ కమ్ముల సినిమా కావడంతో, తను రూటు మార్చడానికి ఇదే సరైన సినిమా అని నాగ్ భావించారు. అందుకే హీరో పాత్రల్ని పక్కనపెట్టి కుబేర సినిమాలో ఒదిగిపోయారు. ఇకపై హీరోగా నటిస్తూనే, ఇలాంటి కీలకపాత్రల్లో కనిపిస్తానని ఈ రెండు సినిమాలతో చెప్పకనే చెప్పారు నాగ్.

సత్యదేవ్ కూడా హీరో పాత్రలే కావాలని మడి గట్టుకొని కూర్చోలేదు. తన వద్దకు వస్తున్న ప్రాజెక్టుల్లో హీరోగా నటిస్తూనే, మరోవైపు మంచి క్యారెక్టర్ రోల్స్ వస్తే వదులుకోవడంలేదు. కింగ్‌డమ్ సినిమా అలాంటిదే. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ఈ సినిమాలో అత్యంత కీలకమైన పాత్ర పోషించాడు సత్యదేవ్. సినిమా ఫలితం తేడా కొట్టినా సత్యదేవ్ నటన తేడా కొట్టలేదు. అతడికి మరింత గుర్తింపు తెచ్చిపెట్టింది కింగ్‌డమ్.

నిజానికి సత్యదేవ్ ఇలా ప్రత్యేక పాత్రలు పోషించడం ఇదే తొలిసారి కాదు. ఇంతకుముందు ఓ హిందీ సినిమాలో అతడు కీలకపాత్ర పోషించాడు. ఇక చిరంజీవి హీరోగా నటించిన గాడ్ ఫాదర్‌లో పూర్తిస్థాయి విలనీ ప్రదర్శించి తనకుతానే సాటి అనిపించుకున్నాడు. ఇలా ఓవైపు హీరోగా కొనసాగుతూనే, మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా కూడా నటిస్తున్నాడు ఈ విలక్షణ నటుడు.

ఈ జాబితాలో అందరికంటే ముందు స్థానం వెంకటేశ్‌దే. భారీ బ్యాక్‌గ్రౌండ్, ఎంతో అనుభవం, సీనియర్ హీరో హోదా, అశేష అభిమానగణం... ఇంత ఉన్నప్పటికీ వెంకటేశ్ ఎప్పుడూ హీరోగానే చేస్తానని కూర్చోలేదు. మంచిపాత్రలు దొరికిన ప్రతిసారీ మెరిశారు.





ఇంకా చెప్పాలంటే, తెలుగులో మల్టీస్టారర్ సినిమాలకు పునాది వేసిన తొలి పెద్ద హీరో ఈయనే.

*సంక్రాంతికి వస్తున్నాం* సినిమా అతిపెద్ద విజయాన్ని నమోదు చేసిన తర్వాత, వెంకీ ఇక ప్రత్యేక పాత్రలు చేయరని చాలామంది అనుకున్నారు. ఆయన మార్కెట్ పెరిగింది కాబట్టి, దాన్ని క్యాష్ చేసుకునే పనిలో సోలోగా నటిస్తారని భావించారు. కానీ వెంకటేష్ తన రూటు మార్చలేదు. చిరంజీవి హీరోగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న సినిమాలో ప్రత్యేకపాత్ర పోషిస్తున్నారు. దటీజ్ వెంకీ.

ఇక మోహన్‌బాబు, జగపతిబాబు, శ్రీకాంత్ లాంటి నటులైతే ఎప్పుడో రూటు మార్చేశారు. మోహన్‌బాబు హీరోగా నటించడం మానేసి చాన్నాళ్లయింది. ఆమధ్య ఓ ప్రయోగాత్మక చిత్రం చేసినప్పటికీ, ఆయన ప్రత్యేక పాత్రలకే పరిమితమయ్యారు. కొడుకు మంచు విష్ణు హీరోగా నటించిన కన్నప్ప సినిమాలో కీలకపాత్ర పోషించారు మోహన్‌బాబు. తన గెటప్, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు.

ఇప్పుడీ విలక్షణ నటుడు, నాని హీరోగా తెరకెక్కుతున్న ది ప్యారడైజ్ సినిమాలో కూడా నటిస్తున్నారు. ఇందులో ఆయన నెగెటివ్ షేడ్స్‌లో కనిపించబోతున్నారు. ఈ విషయాన్ని తాజాగా ఆయన కుమార్తె మంచు లక్ష్మి బయటపెట్టారు. తాజాగా వచ్చిన కన్నప్ప, త్వరలోనే రాబోతున్న ది ప్యారడైజ్ సినిమాలు మాత్రమే కాదు... మంచి పాత్రలు దొరికితే పరభాషా సినిమాల్లో కూడా నటిస్తానని మోహన్ బాబు ఇదివరకే స్పష్టం చేశారు. ఒకప్పుడు కలెక్షన్ కింగ్‌గా పేరు తెచ్చుకున్న మంచు మోహన్‌బాబు, ఇప్పుడు తనలోని నటుడ్ని కొత్త కోణంలో ఆవిష్కరించే పనిలో బిజీగా ఉన్నారు.

జగపతిబాబు సంగతి సరేసరి. ఏళ్ల కిందటే ఆయన విలన్ గా మారిపోయారు. ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా కూడా టర్న్ అయ్యారు. ప్రస్తుతం తెలుగులో భారీ డిమాండ్ ఉన్న క్యారెక్టర్ ఆర్టిస్టు ఎవరంటే, అది జగపతి బాబు మాత్రమే. ఈయన ఫామ్‌లోకి వచ్చిన తర్వాత మురళీశర్మ, సయాజీ షిండేలాంటి చాలామంది నటులకు అవకాశాలు తగ్గాయంటే అతిశయోక్తి కాదు. అంతలా తన పాత్రలతో సినిమాలకు ప్రత్యేక ఆకర్షణ తెచ్చిపెడుతున్నారు జగపతిబాబు.

ప్రస్తుతం జగపతిబాబు చేతిలో అరడజనుకు పైగా సినిమాలున్నాయి. అన్నీ పెద్ద సినిమాలే. రామ్‌చరణ్



హీరోగా నటిస్తున్న పెద్ది సినిమా కూడా ఇందులో ఉంది. మహేష్-రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్-అడ్వెంచరస్ సినిమాలో కూడా జగపతి బాబు ఉన్నారనే ప్రచారం సాగుతోంది. అయితే దీనిపై ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు.

శ్రీకాంత్ రూటు మార్చి దశాబ్దం పైనే అవుతుంది. హీరోగా అవకాశాలు తగ్గుతున్న టైమ్‌లోనే క్యారెక్టర్ రోల్స్‌కు షిఫ్ట్ అయ్యారు. విలనీతో పాటు కామెడీ కూడా చేయడం మొదలుపెట్టారు. *దేవర, గేమ్ ఛేంజర్, స్కంద...* ఇలా దాదాపు ప్రతి పెద్ద సినిమాలో శ్రీకాంత్ తప్పనిసరి ఆర్టిస్టుగా మారారు. హీరోగా కంటే, ఆ రూటు నుంచి పక్కకొచ్చిన తర్వాతే శ్రీకాంత్ రెట్టింపు బిజీ అయ్యారు.

వేణు, సునీల్‌లాంటి నటులు కూడా ఇప్పుడు ప్రత్యేక పాత్రలకు సై అంటున్నారు. ఒకప్పుడు హీరోగా నటించిన మంచి హిట్స్ ఇచ్చిన వేణు తొట్టెంపూడి, క్యారెక్టర్ రోల్స్‌కు షిఫ్ట్ అయ్యాడు. రవితేజ సినిమాలో కీలకపాత్ర పోషించాడు. మంచి పాత్రలు దొరికితే ఏ జానర్ సినిమా చేయడానికైనా రెడీ అంటూ ఇటీవల ప్రకటించాడు.

ఇక సునీల్ సంగతి అందరికీ తెలిసిందే. కమెడియన్ నుంచి హీరోగా ఎదిగిన ఈ నటుడు, ఆ తర్వాత హీరో పాత్రల నుంచి క్యారెక్టర్ రోల్స్‌కు షిఫ్ట్ అయ్యాడు. పనిలోపనిగా విలన్‌గా కూడా మారాడు. పుష్ప సినిమాలో ఇతడు పోషించిన మంగళం శీను పాత్ర దేశవ్యాప్తంగా భాషలతో సంబంధం లేకుండా పాపులర్ అయింది. ఈ ఒక్క పాత్రతో తమిళనాట యమ బిజీ అయిపోయాడు సునీల్. ప్రస్తుతం ఇతడి రేంజ్ బాలీవుడ్‌కు కూడా పాకింది.

వీళ్లతోపాటు కొంతమంది పరభాషా నటులు కూడా రూటు మార్చి టాలీవుడ్‌లో సినిమాలు చేస్తున్నారు. వీళ్లలో ఒకరు ఉపేంద్ర. కన్నడనాట ఉపేంద్రకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలాంటి నటుడు తెలుగులో ప్రత్యేక పాత్రలు పోషిస్తున్నారు. అప్పుడెప్పుడో వచ్చిన బన్నీ సినిమాలో క్యారెక్టర్ నటుడిగా కనిపించిన ఉపేంద్ర, ఇప్పుడు రామ్



కొత్త సినిమా "ఆంధ్రా కింగ్ తాలూక"లో కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఇందులో ఆయన తన నిజజీవిత పాత్ర అయిన హీరో రోల్‌నే పోషిస్తున్నాడు. అతడికి వీరాభిమానిగా రామ్ కనిపించబోతున్నాడు. ఈ సినిమాతో ఉపేంద్ర మరోసారి టాలీవుడ్‌లో బిజీ అవ్వబోతున్నాడు.

నటుడు శివరాజ్‌కుమార్ కూడా అప్పుడప్పుడు ప్రత్యేక పాత్రల్లో కనిపిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా నటించిన జైలర్ సినిమాలో నరసింహ అనే చిన్న పాత్రలో కనిపించిన శివరాజ్‌కుమార్, ఇప్పుడు పెద్ది సినిమాలో చాలా పెద్ద పాత్రలో కనిపించబోతున్నారు. ఇందులో రామ్‌చరణ్‌కు ట్రైనింగ్ ఇచ్చే కోచ్ పాత్రలో ఆయన కనిపించబోతున్నారనే ప్రచారం నడుస్తోంది. కన్నడనాట శివరాజ్‌కుమార్ సూపర్‌స్టార్. అలాంటి నటుడు కీలక పాత్రలకు ఓకే చెప్పడం చాలా పెద్ద విషయం. అదే ఇప్పుడు మనం చూస్తున్నాం. *గౌతమీపుత్ర శాతకర్ణి, జేమ్స్, కబ్జా, వీర చంద్రహాస* సినిమాల్లో కూడా శివరాజ్ కుమార్ ప్రత్యేక పాత్రలు పోషించారు. త్వరలోనే సెట్స్ పైకి రాబోతున్న *జైలర్-2*లో కూడా శివరాజ్‌కుమార్ ఉన్నారు.

ఇలా ఒకప్పుడు వెండితెరపై హీరోలుగా మెరిసిన చాలామంది నటులు ఇప్పుడు రూటు మార్చి, కొత్త పాత్రలతో కొత్తగా కనిపిస్తున్నారు. ప్రేక్షకులకు మరింత వినోదాన్ని అందిస్తున్నారు. త్వరలోనే ఈ జాబితాలోకి మరింతమంది నటులు చేరబోతున్నారు.

# Unveiling The Box Of Your Luxury Home

**SESHAIAH BELLAM**
Realtor, DFW Area

SESHAIAH BELLAM



I am a realtor, and I work for REKonnection, LLC, Texas.
I can **assist/guide you in Buying/Selling single-family residential houses or leasing-related transactions in Texas**
(Anywhere in Texas including Dallas, Austin, and Houston areas).
I work full-time in Real estate so I can better take care of your needs on time. I can help you find your dream home or investment home. If you are a Buyer or Seller or want to invest your money in finding homes, or you would like to lease / rent your house, don't hesitate to contact me. For new homes only taking $500 and the rest will be given to the buyer.
If you have any questions, please feel free to reach out.
Thank you and you have a great day.

(602) 625-1999 | seshu.realtor@gmail.com | REKONNECTION LLC

**$500 Commission only for New Homes**